01ATP03F_01ATP03F.qxd 03-05-2026 PM 11:56 Page 1






# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 04 మే 2026 పేజీలు : 04


## చేదు తింటే దేహానికి...చేదు నిజాలతో దేశానికి మేలు



ముఖ్య అతిథులకు సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం క్రైమ్ మే 3 ప్రభాతవార్త**

చేదు తింటే దేహానికి ఎంత ఆరోగ్యం చేదు నిజాలు మాట్లాడితే దేశానికి మేలు జరుగుతుందని ప్రముఖ రచయిత తూముచర్ల రాజారామ్ అభిప్రాయపడ్డారు. నగరంలోని స్థానిక ఎస్ఎస్ బిఎన్ డిగ్రీ కళాశాలలో ఆదివారం మానవత కన్వీనర్ తరిమెల అమరనాథరెడ్డి రచించిన 15 వ పుస్తకం చేదు నిజాలు పుస్తక ఆవిష్కరించారు. సభాధ్యక్షులుగా ప్రముఖ రచయిత, విశ్లేషకులు విమర్శకులు తూముచర్ల రాజారామ్ అధ్యక్షత వహించారు. 30 ఏళ్లుగా సమాజ సేవే ఊపిరిగా పనిచేస్తూ తాను చేస్తున్న సేవా కార్యక్రమాల అనుభవాలని పంచుకున్నారు. గత ఏడేళ్ళల్లో 15 పుస్తకాలు రచించి,పుస్తక రూపమిచ్చి సమాజానికి అందించారు. ఆయన రచించిన ప్రతి పుస్తకము లోని ప్రతి అక్షరము ఆయన స్వీయ అనుభవమే. ఆయన అక్షర రూపంలో పేదోడి అవస్థలు, పేదోని నిర్లక్ష్యం చేసే వ్యవస్థల్ని తులనాడుతూ చేదు నిజాలు నిర్మొహమాటంగా మాట్లాడడం ఆయనకు అలవాటైపోయింది. అందుకే చేదు తినడం దేహ ఆరోగ్యానికి ఎంత అవసరమో లేదు నిజాలు మాట్లాడడం దేశ ఆరోగ్యానికి అంతే అవసరమన్నారు. పుస్తక ఆవిష్కరణ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు అరుణమ్మ ప్రసంగిస్తూ తన చేతుల మీదుగా 15వ పుస్తకం ఆవిష్కరించడం గర్వంగా ఉందన్నారు. ఈ ఆలోచనలు మాకుటుంబానికి వారసత్వంగా వచ్చాయన్నారు. కృతి స్వకర్త ఎల్లూరి విశ్వనాథ్ జిడ్డు కృష్ణమూర్తి జాతీయ కార్యదర్శి, తరముల అమరనాథ రెడ్డి సేవారంగంలో ఎనలేని కృషి చేస్తున్నారని అనంతపురం జిల్లాలో రక్తదాన కార్యక్రమానికి రక్తదాన ఉద్యమంగా తీర్చిదిద్దారన్నారు. జిల్లాలో తరిమెలకున్న ప్రత్యేకతను చరిత్రగా చెప్పుకునే విధంగా కార్యక్రమాలు చేయాలన్నారు. ఆత్మీయ అతిథిగా గుంటి మురళీకృష్ణ భరద్వాజ్ ప్రసంగిస్తూ అమరనాథరెడ్డి ఆలోచన మాట, చేత ఒకటే ఉంటుందన్నారు. గత రెండు దశాబ్దాలుగా ఆయనను దగ్గరగా ఆచరిస్తూ పూర్తి పొందుతూ ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని ఆయనలో నిర్మొహమాటం తత్వము సమయపాలన ప్రతి ఒక్కరిని స్ఫూర్తినిస్తుందని కొనియాడారు. ఆత్మీయ అతిథిగా మహా బోధి సాహిత్య సేవా సంస్థ వ్యవస్థాపకులు కృష్ణమూర్తి ప్రసంగిస్తూ నగరంలో సాహిత్య సంస్థలకు రచయితలకు కొదవ లేదన్నారు. మానవత ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ఒక ప్రత్యేకత ఆయన ప్రసంగాలు మార్గదర్శకాలుగా నిలిచాయన్నారు. గుత్తి గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ పద్మావతి ప్రసంగిస్తూ. అమరనాథరెడ్డి నిర్వహించే కార్యక్రమాలకు, అనుభవాలు వాటిని అక్షర సేద్యం చేసి ఆ ఫలాలను పుస్తక రూపంలో సమాజానికి అందించారన్నారు. జిల్లాలో తరిమెల గ్రామానికి ఒక ప్రత్యేకత కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి ద్వారా తరిమెల గ్రామం ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. ఈ కార్యక్రమానికి మానవత కోకన్వీనర్ సలీం మాలిక్, ఏ ఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి, డిప్యూటీ రిటైర్డ్ కలెక్టర్ గోవింద రాజులు, మానవ హక్కుల రాష్ట్ర నాయకులు ఎస్ఎంభాష, స్వచ్ఛంద సంస్థ అధినేతలు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

- ప్రముఖ రచయిత తూముచర్ల రాజారామ్












## 10 గంటల్లో దోపిడీ కేసు ఛేదించిన పోలీసులు

**- రూ. 8.70 లక్షలు రికవరీ డీఎస్పి కేవీ మహేష్**



వివరాలు వెల్లడిస్తున్న డి.ఎస్.పి మహేష్, చిత్రంలో రికవరీ ఆభరణాలు

**హిందూపురం మే 3 ప్రభాతవార్త**

ఆటోలో ప్రయాణిస్తున్న మహిళ నుంచి బంగారు ఆభరణాలను దోచుకున్న ఆటో డ్రైవర్ అతని భార్యను 10 గంటల్లోపు పట్టుకొని వారి నుంచి ఆభరణాలు, నగదును హిందూపురం పోలీసులు రికవరీ చేశారు. ఆదివారం మధ్యాహ్నం స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో హిందూపురం డిఎస్పీ కేవీ మహేష్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఈ నెల 1న హిందూపురం ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా ఉదయం 7.50 గంటల సమయంలో పట్టణానికి చెందిన రాజేశ్వరమ్మ(63) పెనుకొండ వైపు వెళ్లేందుకు బస్సు కోసం నిరీక్షిస్తున్నారు. పెనుకొండకు వెళ్తున్నట్లు చెప్పిన డీజిల్ ఆటో డ్రైవర్ తన వాహనాన్ని ఆపడంతో ఆమె అందులో ఎక్కారు. ఆ ఆటోలో ముందుగానే పథకం ప్రకారం కొంత దూరం వెళ్లిన తర్వాత ఆటో డ్రైవర్ ఆమెను కత్తితో బెదిరించి బంగారు నగలు, నగదును దోచుకుని, కొట్నూరు గ్రామం దాటి బైలు ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో వదిలివేసి పరారయ్యారు. బాధితురాలు తనకు తెలిసిన ఓ కానిస్టేబుల్ కు సంఘటన ను ఫోన్లో చెప్పగా వెంటనే పోలీస్ శాఖ అప్రమత్తమయింది. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ దోపిడీ ఘటనను సీరియస్ గా తీసుకొని డిఎస్పి మహేష్ ఆధ్వర్యంలో పరిశోధన ప్రారంభించారు. హిందూపురం పోలీసులతో పాటు నుంచి ప్రత్యేక పోలీస్ బృందాలను రంగంలోకి దింపారు. సీసీ కెమెరాల్లో రికార్డు అయిన ఆటో వివరాల ఆధారంగా నిందితులను పట్టుకున్నారు. దోపిడీకి గురైన వస్తువులు సుమారు 83 గ్రాముల బంగారం, నగదు రూ.50 వేలు , మొత్తం విలువ సుమారు రూ. 8,70,000 ను రికవరీ చేశారు. కేసు వివరాలు: 309(4), 127(2), 3(5) సెక్షన్ లో కింద వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేశారు. ఆదివారం ఉదయం స్పిన్నింగ్ మిల్స్ వద్ద వాహనాల తనిఖీల సమయంలో నిందితులు ఆటో డ్రైవర్ జేబీ పాషా (43), అతని భార్య రషీద (31), వీరి 13 ఏళ్ల కుమారుడు ని అదుపులోకి తీసుకుని, జ్యుడిషియల్ కస్టడీకి తరలించినట్లు డిఎస్పి తెలిపారు. బాలుడిని జువైనల్ హోమ్ కు తరలించినట్లు తెలిపారు. నేరానికి ఉపయోగించిన డీజిల్ ఆటో, కత్తి తో పాటు బంగారు మాంగల్యం చైన్ - 3.50 గ్రాములు, బంగారు చైన్ (డాలర్తో) - 11.40 గ్రాములు, రెండు బంగారు ఉంగరాలు - 4.90 గ్రాములు, బంగారు కమ్మీలు మాటీలు - 11.50 గ్రాములు, నగదు రూ. 37 వేలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డిఎస్పీ మహేష్ మాట్లాడుతూ ఈ సంఘటన జరిగిన వెంటనే బాధితురాలు ఫిర్యాదుతో జిల్లా ఎస్పీ ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేయడంతోపాటు పెనుగొండ హిందూపురం పోలీస్ బృందాలు గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. సీసీ కెమెరాల సహకారంతో ఈ కేసును 10 గంటల లోపు చేదించి నిందితులను పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ సంఘటనలో పోలీసులు ఎలాంటి చిన్న నిర్లక్ష్యం కూడా లేకుండా బాధితురాలకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రజలు తమ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరాలను వేగంగా ఛేదించవచ్చని తెలిపారు. కాగా మీడియాతో రాజేశ్వరమ్మ మాట్లాడుతూ సంఘటన జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చానని వారు వెంటనే స్పందించి, పోగొట్టుకున్న బంగారు నగలు, నగదును తిరిగి తనకు వచ్చేలా చర్య తీసుకున్నా పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కేసును వేగంగా ఛేదించిన హిందూపురం పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ అభినందించారు. ఈ ఆపరేషన్లో హిందూపురం రూరల్ సి.ఐ జనార్ధన్, 2 టౌన్ సి.ఐ అబ్దుల్ కరీం, ఎస్.ఐలు, ఇతర సిబ్బంది కీలక పాత్ర పోషించారు.

దోపిడీకి ఉపయోగించిన ఆటో



## నీలకంఠాపురంలో హైలాండ్ గార్మెంట్ పరిశ్రమ ప్రారంభం



హైలాండ్ గవర్నమెంట్ పరిశ్రమలు ప్రారంభిస్తున్న అశ్విని పునీత్ రాజ్ కుమార్, ఎమ్మెల్యే రాజన్న, మాజీ మంత్రి రఘువీరారెడ్డి.

**మడకశిర టౌన్ మే 3 ప్రభాతవార్త.**

నీలకంఠాపురంలో హైలాండ్ ఇండస్ట్రీస్ గార్మెంట్స్ యూనిట్‌ను కన్నడ సినీ హీరో దివంగత పునీత్ రాజ్ కుమార్ సతీమణి అశ్విని, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు రఘువీరారెడ్డి. మధుగిరి ఎమ్మెల్యే రాజన్నలు ప్రారంభించారు. మడకశిర మండల పరిధిలోని నీలకంఠాపురం గ్రామంలో ఆదివారం అశ్విని పునీత్ రాజ్ కుమార్ , మధుగిరి ఎమ్మెల్యే రాజన్న మాట్లాడుతూ పారిశ్రామికాభివృద్ధి ద్వారా మడకశిర ప్రాంతం అభివృద్ధి చెందాలని వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: ఈ ప్రాంతంలో హైలాండ్ గార్మెంట్ పరిశ్రమ ద్వారా వేలాది మందికి ఉపాధి కల్పించాలన్న సంకల్పంతో గతంలో మాజీమంత్రి రఘువీరారెడ్డి గార్మెంట్ పరిశ్రమలు ఏర్పాటు చేసి వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించ జరిగిందని ,అనివార్య కారణాలవల్ల నిలిచిపోయింది అయినా. రఘువీరారెడ్డి దృఢ సంకల్పంతో మరోమారు ఈ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి కృషిచేసి ఎంతోమందికి ఉపాధి కల్పిస్తూ ఉండడం విశేషం అని వారు పేర్కొన్నారు. తద్వారా వలసలు ఆగి స్థానికంగా ఉపాధి లభిస్తే ఎంతో ఉపయోగంగా ఉంటుందన్న సంకల్పం చాలా గొప్పదని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ ఎన్. రఘువీరారెడ్డి మధుగిరి ఎమ్మెల్యే రాజన్న. పాల్గొన్నారు. ఘనంగా జరిగిన హైలాండ్ ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవం కార్యక్రమం కు నేతలు, ప్రజలు. దివంగత సినీ నటుడు పునీత్ రాజ్ కుమార్ సతీమణి అశ్వినిని చూసేందుకు అభిమానులు తరలివచ్చారు.

## కూటమి ప్రభుత్వంతో చేనేతలకు పెద్దపీట

**చేనేతలకు ఆదాయం, ఆరోగ్యం.. మా లక్ష్యం : రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత**



చేనేతలతో మంత్రి సవితమ్మ



చేనేత మగ్గాన్ని పరిశీలిస్తున్న మంత్రి సవిత.

**సోమందేపల్లి మే 3 ప్రభాతవార్త**

చేనేతలకు ఏడాది పాటు అధిక ఆదాయంతో కూడిన ఉపాధి కల్పనతో ఆరోగ్య రక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తు చేనేతలకు పెద్ద పీట వేస్తున్నది కూటమి ప్రభుత్వమని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత పేర్కొన్నారు. ఉచిత విద్యుత్ పథకంతో నేతన్నలకు ఆర్థిక వెసులు బాటు కలిగిస్తున్నామన్నారు. రాష్ట్రంలో చేనేత ఉత్పత్తులను పెంచడంతో పాటు నేతన్నలకు ఏడాది పాటు ఉపాధి కల్పనే లక్ష్యంగా టెక్స్ టైల్స్ పార్కులు, మెగా, మినీ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన చేనేతలకు ఎంఎస్ఎంఈ పార్కుల్లో అవకాశమిస్తున్నామన్నారు. శ్రీసత్యసాయి జిల్లా సోమందేపల్లి మండలం కొత్తపల్లిలో పలువురు చేనేత కుటుంబాలను మంత్రి సవిత ఆదివారం పలుకరించారు. నేరుగా నేతన్నల ఇళ్లకు వెళ్లి, ఉచిత విద్యుత్ పథకం అమలు వల్ల కలిగిన లాభాలను అడిగి తెలుసు కున్నారు. జీరో పేమెంట్ విద్యుత్ బిల్లులు వచ్చాయా..? అని ఆరా తీశారు. ఇందుకు ఆయా చేనేత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తంచేశారు. ఉచిత విద్యుత్ పథకం ద్వారా తమకు ఆర్థిక మేలు జరిగిందన్నారు. జీరో పేమెంట్ విద్యుత్ బిల్లులను మంత్రికి చూపించారు. ఇచ్చినమాటకు కట్టుబడుతూ, ఉచిత విద్యుత్ హామీ నెరవేర్చిన సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ కు, కూటమి ప్రభుత్వానికి చేనేతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, నేతన్నలకు సీఎం చంద్రబాబునాయుడు ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకం ద్వారా మగ్గం నేతన్నలకు నెలకు రూ.720లు, సంవత్సరానికి రూ.8,640లు, మరమగ్గం మీద నేసే కుటుంబానికి నెలకు రూ.1,800లు, ఏడాదికి రూ.21,600లు లబ్ధి కలుగుతోందన్నారు. రాష్ట్రంలో 55,405 మగ్గం నేతన్నల కుటుంబాలకు, 8,611 మరమగ్గం మీద నేసే కుటుంబాలను ఉచిత విద్యుత్ పథకం కింద అర్హులుగా గుర్తించామన్నారు. మిగిలిన అర్హులకూ ఉచిత విద్యుత్ పథకం వర్తించేలా కృషి చేస్తున్నామన్నారు.చేనేత రంగ అభివృద్ధికి పెద్దపీకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేనేత రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తోందని మంత్రి సవిత తెలిపారు ఒకవైపు చేనేత పరిశ్రమకు పూర్వవైభవం తీసుకొచ్చేలా చర్యలు చేపడుతూనే, నేతన్నలకు వ్యక్తిగత లబ్ధి కలిగేలా పథకాలు అమలు చేస్తోందన్నారు. దీనిలో భాగంగా, గత నెల ఒకటో తేదీ నుంచి చేనేతలకు మేలు కలిగేలా కూటమి ప్రభుత్వం ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం చుట్టింది. 50 ఏళ్లు నిండిన నేతన్నలకు రూ.4 వేల చొప్పున పెన్షన్ అందజేస్తోందన్నారు. ఏటా రూ.5 కోట్ల మేర త్రిఫ్ట్ ఫండ్ నిధులు కేటాయిస్తోందన్నారు. ముద్ర రుణాలు అందజేస్తున్నామన్నారు. 15 శాతం సబ్సిడీ నూలును, 90 శాతం సబ్సిడీతో మగ్గం పనిముట్టు అందజేస్తున్నామని తెలిపారు. ఆప్కో ద్వారా చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచేలా ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆన్ లైన్ ద్వారా నేరుగా వినియోగదారుల ఇళ్లకే చేనేత ఉత్పత్తులను డోర్ డెలివరీ చేస్తున్నామన్నారు. నేతన్నలకు ఏడాదంతా ఉపాధి కల్పించడంతో పాటు అధిక ఆదాయంతో కూడిన ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఇందుకోసం యూనివర్శల్ హెల్త్ పాలసీని తీసుకొస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### సోమందేపల్లి ఏసీడీపీఓ

## ఎర్రిలక్ష్మిపై సస్పెన్షన్ వేటు..!

**- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్...!**

**- ఎట్టకేలకు ఐసీడీఎస్ లో ప్రక్షాళన...!**

**ధర్మవరం, మే 03 ప్రభాతవార్త**

ధర్మవరం ఐసిడిఎస్ అధికారిణిగా గతంలో పనిచేస్తూ కలెక్టర్ ఆదేశాల మేరకు డిప్యూటేషన్ పై ఏ సి డి పి ఓ గా సోమందేపల్లి కి వెళ్లిన ఏసీడీపీఓ ఎర్రిలక్ష్మిపై సస్పెన్షన్ వేటు పడింది. ఆమెను సస్పెండ్ చేస్తూ శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ధర్మవరం సీడీపీఓగా పని చేసిన రోజుల్లో ఆమెపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనికి తోడు గ్రూపులు కట్టి, జిల్లా అధికారిణిపై తిరుగుబాటు చేశారు. దీంతో ఆమెపై క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సోమందేపల్లి ప్రాజెక్టు ఏసీడీపీఓగా డిప్యుటేషన్ పై పంపుతూ కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. అయితే కలెక్టర్ ఆదేశాలను ఆమె ధిక్కరించి, అక్కడ విధుల్లో చేరకుండా సెలవు పెట్టేశారు. అది కూడా సెలవు కోరుతూ వాట్సాప్ గ్రూపుల్లో సందేశం పంపారు. ఆ తరువాత సెలవు అర్ధాంతరంగా రద్దు చేసుకొని నేరుగా ధర్మవరం ప్రాజెక్ట్ సీడీపీఓగా తనంతట తానే అక్కడికి వెళ్లి సీటులో కూర్చున్నారు. డైరెక్టరేట్, కమిషనరేట్ కార్యాలయాల్లో తనకున్న పలుకుబడితో ఆమె అక్కడే జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చి నేరుగా ధర్మవరం కార్యాలయానికి చేరుకున్నారు. కలెక్టర్ ఇచ్చిన డిప్యుటేషన్ ఉత్తర్వులు రద్దు చేయించుకోక, సెలవులో వెళ్లిన ఆమె వైద్యులు ధ్రువీకరించిన ఫిట్‌నెస్ సర్టిఫికెట్ అటు కలెక్టరేట్ లో గానీ, ఇటు ఐసీడీఎస్ పీడీకి గానీ సమర్పించకుండా నేరుగా జాయిన్ అయ్యారు. ఈ అంశాన్ని సీరియస్ గా పరిగణించిన కలెక్టర్ శ్యాం ప్రసాద్.. ఏసీడీపీఓ ఎర్రిలక్ష్మిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఘటన ఐసీడీఎస్ లో సంచలనంగా మారింది. ఐసీడీఎస్ ఉద్యోగుల్లో గుబులు రేపుతోంది. ఇంకా ఇద్దరు ముగ్గురు సీడీపీఓలు గ్రూపులు కడుతూ భారీగా అవినీతికి పాల్పడుతున్నారని ఫిర్యాదులు ఉన్నాయి. తమపై చర్యలు తీసుకోకుండా పీడీతో పాటు కలెక్టర్ పైనా ప్రజా సంఘాల వారిని రెచ్చగొట్టి, పత్రికల్లో అనేక కథనాలు రాయిస్తూ వచ్చారు. వీరిపైన కూడా రహస్య విచారణ జరుగుతోందని తెలుస్తోంది. త్వరలో వారిపైనా చర్యలు ఉంటాయని భావిస్తున్నారు.

## చుక్కలనంటుతున్న కూరగాయల ధరలు..!

**-ఎండలతోపాటు మండుతున్న కూరగాయలు -ఒక్కసారిగా భారీగా పెరిగిన ఆకుకూరల ధరలు**

**-విలవిల్లాడిపోతున్న సామన్య, మధ్యతరగతి ప్రజలు**



**ఉరవకొండ, మే 3 ప్రభాతవార్త**

దాదాపు రెండు నెలలుగా కూరగాయల ధరలు చుక్కలనంటుతుండటంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. వేసవి ఎండలు ఉధృతమవుతున్న కొద్ది కూరగాయల ధరలు సైతం ఒక్కసారిగా మండిపోతున్నాయి. జిల్లాలో తోటలు క్రమేనా అంతరించిపోతుండటం, కూరగాయల సాగుకు రైతులకు సరైన ప్రోత్సాహం అందకపోవడంతో ఈ పరిస్థితులు నెలకొన్నట్లు తెలుస్తోంది. 500 రూపాయలు మార్కెట్టుకు తీసుకెళ్లినా పది రకాల కూరగాయాలు కేజీ వంతున కూడా రావడం లేదని గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి చూడలేదని గృహిణులు వాపోతున్నారు. గత రెండు నెలల క్రితం వరకు నిలకడగానే ఉన్న కూరగాయల ధరలు మార్చి నెల నుంచి పెరిగిపోయాయి. పండించిన పంటకు మార్కెటింగ్ చేసుకునే అవకాశంలేక బోర్లు, బావుల క్రింద కూరగాయల పంటలను సాగుచేస్తున్న రైతులు వాటికి బదులు వాణిజ్య పంటల సాగుపైనే ఆసక్తి కనబరుస్తుండటమే ధరల పెరుగుదలకు కారణమని తెలుస్తోంది. కూరగాయల పంటలు సాగుచేసే రైతులకు ప్రభుత్వం సరైనా ప్రోత్సాహం, మార్కెటింగ్ సౌకర్యం కల్పించకపోవడంతో పచ్చి సరుకులను మార్కెట్టుకు తరలించి మధ్యవర్తులకు నష్టాలకే విక్రయించాల్సి వస్తోందని పలువురు రైతులు వాపోతున్నారు. దీన్ని బట్టి చూస్తే పంట పండించే రైతు, వాటిని కొనగోలు చేసుకునే వినియోగదారుడు నష్టపోతుండగా మధ్యవర్తులు మాత్రమే బాగుపడుతున్నారని స్పష్టమౌతోంది. కాగా నిన్నా మొన్నటి వరకు నిలకడగానే ఉన్న ఆకుకూరల ధరలు సైతం అమాంతం పెరిగిపోయాయి. ఒక్క కొత్తిమీర కట్ట నేడు 15 రూపాయలు ధర చేరుకుంది. ఏ ఆకుకూరలైనా కట్ట 10 రూపాయలు తక్కువ లేకుండా ధర పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వం కూరగాయాల రైతులకు మరింత ప్రోత్సాహం అందించి వారు పండించిన పంటలకు మారె ్కటింగ్ సౌకర్యం కల్పించి మార్కెట్లలో దళారులను నియంత్రించగలిగితే అటు రైతుతోపాటు ఇటు వినియోగదారుడికీ ఊరట లభించి ధరలు అదుపులోనే ఉంటాయన్నది సుస్పష్టం.

**కూరగాయల ధరల వివరాలు:**

| కూరగాయలు | కిలో ధర (రూపాయల్లో) |
|---|---|
| 1. పచ్చి మిర్చి | 80 |
| 2. టమోటా | 50 |
| 3. ఉల్లిగడ్డలు | 20 |
| 4. ఉర్లగడ్డలు | 60 |
| 5. క్యారెట్ | 50 |
| 6. ముల్లంగి | 50 |
| 7. బెండకాయలు | 60 |
| 8. క్యాబేజ్ | 50 |
| 9. వంకాయలు | 60 |
| 10. దోసకాయలు | 50 |

## నేత్రపర్వంగా హనుమంత వాహనోత్సవం

**- శ్రీదేవి, భూదేవి సమేతుడై దర్శనమిచ్చిన నృసింహస్వామి**



వైభవంగా కొనసాగుతున్న హనుమంత వాహనోత్సవం దృశ్యం



శ్రీదేవి, భూదేవి సమేత నృసింహుని ఉత్సవమూర్తులు

**ఉరవకొండ, మే 3 ప్రభాతవార్త**

ఉరవకొండ మండల పరిధిలోని పెన్నహోబిళంలో గతనెల 28వ తేది నుండి ప్రారంభమైన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వస్తిశ్రీ పరాభవనామ సంవత్సరం బహుళ విదియ ఆదివారం సాయంత్రం హనుమంత వాహనోత్సవం నేత్రపర్వంగా జరిగింది. మేళతాళాలు మంగళ వాయిద్యాల నడుమ ప్రత్యేకంగా అలంకరించిన శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉత్సవ ఉభయ దాతలు వెంటరాగా కొండ క్రిందకు తీసుకువచ్చి శోభాయమానంగా తీర్చిదిద్దిన హనుమంత వాహనంపై కొలువు దీర్చి ప్రధాన ఆలయం చుట్టూ ప్రదీక్షిణల ద్వారా ఉత్సవ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఉదయం సుప్రభాత సేవ మొదలు మహాభిషేకం, అలంకరణ, అర్చన, మంగళహారతి కార్యక్రమాలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు, కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు, అర్చకులు ద్వారకనాధాచార్యులు, బాలాజీచార్, గుండుస్వామి, ఉత్సవ ఉభయ దాత మాజీ జెడ్పీటీసీ గుర్రం సుధాకర్, గుర్రం రవీంద్రనాథ్ కుటుంబం, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రత్యేకాలంకరణలో లక్ష్మీనరసింహ స్వామి మూలవిరాట్ →



## జర్నలిస్టు లక్ష్మీనారాయణపై దాడులు చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి ..!



ఏపీయూడబ్ల్యూజే యూనియన్, ఆధ్వర్యంలో అర్బన్ సీఐ, సుబ్రహ్మణ్యం కు వినతి పత్రాన్ని అందజేస్తున్న జర్నలిస్టులు

మడకశిర టౌన్ మే 3 ప్రభాతవార్త.

అనంతపురం పట్టణంలోని ఒ దినపత్రిక జర్నలిస్టు లక్ష్మీనారాయణ పై దాడి చేసిన గీతం కాలేజ్ కరస్పాండెంట్ మనిషా నాయర్ ను మరియు ఆమె అనుచరులను వెంటనే అరెస్టు చేసి వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు మరియు హత్యాయత్నం కేసు వారిపై నమోదు చేయాలని జర్నలిస్టులందరూ కలిసి ఆదివారం పట్టణంలోని జర్నలిస్టుల సంఘాల అందరూ కలిసి అమరాపురం బస్టాండ్ నుండి స్థానిక పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి స్థానిక పోలీస్ స్టేషన్లో అర్బన్ సీఐ సుబ్రహ్మణ్యం కు వినతి పత్రాన్ని అందజేశారు . గీతం కాలేజీ కరస్పాండెంట్ మనిషా చేసినటువంటి దారుణం సమాజంలో తలదించుకునేలా ఉందని మనిషా నాయర్ అనంతపురం పట్టణంలోని విలేకరి లక్ష్మీనారాయణ ఇంటికి వెళ్లి పాత్రికేయుడుతో ఆమె కాళ్ళు పట్టించుకోవడం దారుణమని అన్నారు. గీతం కాలేజీ కరస్పాండెంట్ మనీషా నాయర్ ను మరియు ఆమె వెంట వచ్చిన వారి పైన కూడా వెంటనే అరెస్టు చేసి ఆమెపై ఎస్సీ, ఎస్టీ కేసు, హత్యాయత్నం కేసు నమోదు చేయాలని జర్నలిస్టుల సంఘాల తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులు కాపు రామాంజనేయులు. ఏపీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు, వివిధ పత్రికల పాత్రికేయులు పాల్గొన్నారు.

## పెండ్లి వేడుకల్లో పాల్గొన్న పరిటాల శ్రీరామ్

విచ్చేసిన వివిధ పార్టీల ప్రముఖులు



వధూవరులను ఆశీర్వదిస్తున్న పరిటాల శ్రీరామ్ దృశ్యం

అమరాపురం మే 3 ప్రభాతవార్త

మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రత్నమ్మ నరసింహమూర్తిల ద్వితీయ కుమారుడు టిడిపి యువ నాయకుడు కె సురేష్ కుమార్ యాదవ్, దివ్య ల వివాహ వేడుకల్లో ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ వివాహ వేడుకల్లో పాల్గొని అక్షింతలు వేసి వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ కు కేఎన్ఎమ్ నరసింహమూర్తి, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కే శివకుమార్ యాదవ్ కుటుంబ సభ్యులు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా మాజీ మంత్రి హెచ్ బి నరసేగౌడ్, మాజీ ఎమ్మెల్యేఈరన్న, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సతీమణి ఉమాదేవి, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి,డి ఆర్ డి ఏ పి డి నరసయ్య, టిడిపి సీనియర్ నాయకులు గుండుమల జయప్ప, మడకశిర క్లస్టర్ కన్వీనర్ గుండుమల చంద్రప్ప, జడ్పిటిసి ఉమేష్, టిడిపి కన్వీనర్ తిప్పేస్వామి, రాష్ట్ర టిడిపి నాయకులు వి.ఎం పాండురంగప్ప, రాష్ట్ర టిడిపి తెలుగు రైతు అధికార ప్రతినిధి కే ఎన్ పల్లి సురేష్ ,రామకృష్ణ యాదవ్, మాజీ టిడిపి కన్వీనర్ శివరుద్రప్ప, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, ఉగ్ర నరసింహ, బి ఎల్ ఆర్ వీరక్యాతరాయప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విరుపాక్ష తదితరులతో పాటు అనేకమంది వివిధ రాజకీయ ప్రముఖులు మరియు నియోజకవర్గంలోని ప్రతి మండలం నుండి నాయకులు ప్రజలు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## రాష్ట్ర హియరింగ్ హ్యాండిక్యాప్డ్ ఉద్యోగుల సంఘానికి ఉపాధ్యక్షుడిగా శ్రీరాములు



శ్రీ రాములు

పరిగి మే 3 (ప్రభాత వార్త )

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హియరింగ్ హ్యాండిక్యాప్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ ఎన్నికల్లో సత్యసాయి జిల్లా పరిగి మండలం శాసనకోట గ్రామ వాసి పి.హెచ్. శ్రీరాములు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అమరావతిలో ఆదివారం జరిగిన అసోసియేషన్ ఎన్నికల్లో ఈ మేరకు ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్, ఎన్నికల అధికారి రంజిత్ కుమార్ నాయుడు ఫలితాలను ప్రకటించారు. వరుసగా రెండోసారి ఉపాధ్యక్షుడిగా పి.హెచ్. శ్రీరాములు రాష్ట్ర ఉపాధ్యక్ష పదవికి వరుసగా రెండోసారి ఎన్నిక కావడం విశేషం. పరిగి మండల వాసికి రాష్ట్ర స్థాయి కార్యవర్గంలో చోటు దక్కడంతో స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది.సమస్యల పరిష్కారమే లక్ష్యం: శ్రీరాములు ఎన్నిక అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ "సభ్యుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తాను. హియరింగ్ ఇంపేర్డ్ ఉద్యోగుల హక్కుల సాధన, సంక్షేమ పథకాల అమలు, ఉద్యోగ భద్రత కోసం రాష్ట్ర కార్యవర్గం ద్వారా కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు.శ్రీరాములు గత పదవీకాలంలో సభ్యుల సమస్యలపై చురుగ్గా స్పందించారని, అందుకే ఏకగ్రీవంగా మళ్లీ ఎన్నుకున్నామని అసోసియేషన్ సభ్యులు తెలిపారు

## ఎస్ఐకు ఘనసన్మానం

అగళి, మే 3 ప్రభాతవార్త



ఎస్ఐని సన్మానిస్తున్న జడ్పిటిసి

అగళి నూతన ఎస్ఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన రంగడు యాదవ్‌ను జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి ఘనంగా సత్కరించారు. శాలువాతో సన్మానించి మండలానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి మండలంలో శాంతి భద్రలను కాపాడుతానని తెలిపారు.

## వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలను విజయవంతం చేయండి

పుట్టపర్తి టౌన్, మే 03, ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రంగా నిర్వహించే ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం శ్రీ సత్య సాయి జిల్లా రెండవ మహాసభలను విజయవంతం చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఫిరంగి ప్రవీణ్ కుమార్, వెంకటేష్ పేర్కొన్నారు. ఆదివారం సిపిఎం పార్టీ కార్మిక కర్షక భవనంలో విలేకరులతో మాట్లాడుతూ మే 5 న పుట్టపర్తి గణేష్ కూడలిలో గల సాది మహల్ నందు శ్రీ సత్య సాయి జిల్లా రెండవ మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘాన్ని అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య గారు 1934లో స్థాపించారని అప్పటినుండి ఈ సంఘం దేశ వ్యాప్తంగా కోట్లాదిమంది కార్మికుల హక్కుల కోసం పోరాటాలు చేస్తూ ఎన్నో సమస్యలను పరిష్కరించిందని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు వారి జీవన పరిస్థితులు హక్కుల సాధన కోసం ఈ మహాసభ ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

## డొమెస్టిక్ నుంచి కమర్షియల్‌కు గ్యాస్ రీఫిల్

38 సిలిండర్లతో వ్యక్తి అరెస్ట్



సిలిండర్లు స్వాధీనం దృశ్యం

హిందూపురం టౌన్ మే 3 ప్రభాతవార్త

గ్యాస్ సిలిండర్లకు తీవ్రమైన డిమాండ్ ఏర్పడిన ప్రస్తుత పరిస్థితుల్లో అక్రమంగా డొమెస్టిక్ సిలిండర్ నుంచి కమర్షియల్ సిలిండర్ల కు రీఫిల్ చేస్తున్న షేక్ ఆరిఫ్ భాషను అధికారులు అరెస్టు చేశారు. ఆదివారం మధ్యాహ్నం 4గంటల సమయంలో పట్టణం లోని రాజీవ్ గాంధీ సర్కిల్ (రహమత్పురం) సమీపంలో ఓ షాప్ లో పీరు సాబ్ కుమారుడు షేక్ ఆరిఫ్ భాష హెచ్ పి, ఇండియన్ గ్యాస్ కు చెందిన డొమెస్టిక్ సిలిండర్ ల నుంచి కమర్షియల్ సిలిండర్ లలో అక్రమంగా రీఫిల్లింగ్ చేస్తున్నారని పక్క సమాచారంతో పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ హారతి, స్థానిక ఒకటవ పట్టణ పోలీసుల సహకారం తో వెళ్లి తనిఖీలు చేశారు. 25 కమర్షియల్ ఖాళీ సిలెండర్స్, 13 డొమెస్టిక్ సిలెండర్స్ సీజ్ చేసి నిందితుడని అదుపులోకి తీసుకున్నారు.

వీర జవాన్ విగ్రహం ఏర్పాటుకు....

## ఎన్ఆర్ఐ శేషాద్రి విరాళం

- రూ.2 లక్షలు అందజేసిన ఎన్ఆర్ఐ శేషాద్రిరెడ్డి ఫ్యామిలీ



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

గోరంట్ల, మే 3 ప్రభాతవార్త

స్వదేశంలో లేకున్నా స్వదేశ జవాన్ కుటుంబానికి అండగా నిలిచి తన సొంత దేశంపై ఉన్న మమకారాన్ని దేశభక్తిని చాటుకున్నాడు గోరంట్ల మండలం బూడిదగడ్డపల్లి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ శేషాద్రిరెడ్డి. గోరంట్ల మండలం బూడిదగడ్డపల్లి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ శేషాద్రిరెడ్డి తల్లి చేతులమీదుగా గోరంట్ల మండలంలోని గడ్డంతాండ గ్రామానికి చెందిన వీరజవాన్ మురళినాయక్ విగ్రహం ఏర్పాటుకు 2 లక్షల రూపాయలను విరాళంగా అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి కుటుంబసభ్యులు మంజునాథరెడ్డి, దామోదర్‌రెడ్డి, తన సహచరుడు గంగాధర్ పాల్గొన్నారు.

## రాఘవనాయుడు పార్థివదేహానికి... నిమ్మల శ్రీధర్ నివాళులు



పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న నిమ్మల శ్రీధర్

గోరంట్ల, మే 3 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వానవోలు చౌక ధాన్యపు డీలర్ రాఘవనాయుడు శనివారం రాత్రి ఆకస్మిక ంగా మృతి చెందారు. ఆదివారం వానవోలు గ్రామంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, గోల్డ్‌షాప్ యజమాని నిమ్మల శ్రీధర్ వానవోలు చేరుకుని రాఘవనాయుడు పార్థివదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ కష్టపడే ప్రతి నాయకుడు, కార్యకర్తకు అండగా ఉంటుందని ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

### జెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించిన మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి



నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

రాఘవనాయుడు మృతి చెందిన విషయం తెసుకున్న గోరంట్ల తెదేపా మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, మండల నాయకులు నిమ్మల శ్రీధర్‌లు ఆదివారం స్థానిక నాయకులతో కలిసి గ్రామానికి చేరుకుని రాఘవనాయుడు పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బాలకృష్ణచౌదరి, నిమ్మల శ్రీధర్, స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, వచ్చా అశోక్, గిరిధర్‌గౌడ్, మేరెడ్డిపల్లి నరసింహులు, ఎస్వి నారాయణ, అజంతుల్లా, మెడికల్ స్టోర్ శ్రీనివాసులు, గట్టు చంద్రశేఖర్, పాయాల రమణ, మాజీ సర్పంచు ఆంజనేయులు, నాగరాజు పాల్గొన్నారు.

## వీరభద్ర అన్నప్రసాద ట్రస్ట్‌కు విరాళాలు



విరాళం అందచేస్తున్న దృశ్యం

లేపాక్షి, మే 3 ప్రభాతవార్త

స్థానిక వీరభద్ర అన్నప్రసాద సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమానికి పలువురు దాతలు తమ ఉదారతను చాటుకున్నారు. ఆదివారం ట్రస్ట్ ప్రతినిధులకు విరాళాల రూపంలో నగదును అందజేశారు. చిక్కబళ్లాపురం కందవరానికి చెందిన నరేష్ 50 వేలు, అలాగే చెన్నైకి చెందిన డాక్టర్ భరత్ నరేంద్ర 20 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ట్రస్ట్ సభ్యులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. స్వామివారి సేవలో భాగంగా అన్నప్రసాదానికి ఇలాంటి విరాళాలు అందడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీరభద్ర అన్నప్రసాద సేవా ట్రస్ట్ సభ్యులు రాంప్రసాద్, హనుమంతు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జన్మదినవేడుకలను విజయవంతం చేయండి

అగళి, మే 3 ప్రభాతవార్త

మడకశిర శాసనసభ్యులు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఎం.ఎస్.రాజు జన్మదినవేడుకలను విజయవంతం చేయాలని జడ్పిటిసి ఉమేష్,జిల్లా తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్‌మూర్తి, కన్వీనర్ తిప్పేస్వామి, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్, మార్కెట్‌యార్డు డైరెక్టర్లు కెంచు యాదవ్ తదితరులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్రగాయాలు





ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పోతులయ్య, నాగమ్మ

బత్తలపల్లి, మే 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని పోట్లమర్రి గ్రామ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులుఇరువురూ తీవ్రంగా గాయపడ్డారు. బత్తలపల్లి పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పోట్లమర్రి గ్రామానికి చెందిన సాకే పోతులయ్య, నాగమ్మ దంపతులు ధర్మవరం సమీపంలోని చిన్నూరు వద్ద ఇల్లు నిర్మించుకుంటున్నారు. ప్రతి రోజూ అక్కడికి వెళ్లి తిరుగి వస్తుంటారు. ఆదివారం కూడా ఆలా ధర్మవరం వెళ్లి తిరిగి వస్తుండగా పోట్లమర్రి సమీపంలోని పెట్రోలు బంకులో పెట్రోల్ వేయించుకునేందుకు పెట్రోలు బంకులోకి వెలుతున్నారు. ఇదే సమయంలో బత్తలపల్లి వైపు నుంచి ధర్మవరం వస్తున్న మరో ద్విచక్రవాహనదారుడు అతి వేగంగా వచ్చి ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో దంపతులు ఇరువురూ తీవ్రంగా గాయపడ్డారు. పోతలయ్యకు ఎడమ కాలు విరిగింది. నాగమ్మ తలకు తీవ్రగాయాలయ్యాయి. ప్రమాదానికి కారణమైన ద్విచక్రవాహనదారుడు ఆపకుండా వెళ్ళిపోయాడు. స్థానికులు వెంటనే 108 వాహనంలో బత్తలపల్లి ఆర్డీటి ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. క్షతగాత్రుల కుమారుడు సాకే చిన్నప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు బత్తలపల్లి పోలీసులు తెలిపారు.

## శ్రీ రామాలయ పునఃనిర్మాణ, కళ్యాణ మహోత్సవాలకు రంగం సిద్ధం...

ధర్మవరం రూరల్ మే3 ప్రభాతవార్త



పూజలందుకుంటున్న సీతారాముల వారు

ధర్మవరం మండలం, ఏలుకుంట్ల గ్రామంలో నూతనంగా పునర్నిర్మించిన శ్రీ రామాలయ పునఃప్రతిష్ఠ మరియు కళ్యాణ మహోత్సవాలు ఈ నెల 7వ తేదీ నుండి అత్యంత వైభవంగా జరగనున్నాయి. గ్రామ పెద్దలు తెలిపిన వివరాల ప్రకారం.. మే 7వ తేదీ గురువారం (వైశాఖ శుద్ధ పంచమి) నాడు ఆలయ సంప్రోక్షణ మరియు హోమం కార్యక్రమాలు నిర్వహిస్తారు. మే 8వ తేదీ శుక్రవారం నాడు స్వామివారి కళ్యాణ మహోత్సవం మరియు కుంభాభిషేకం కన్నుల పండువగా జరగనున్నాయి. అదేరోజు ఉదయం 9 గంటల నుండి భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి, తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఏలుకుంట్ల గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## పేదలకు కంటిచూపు ప్రసాదించడమే లక్ష్యం



ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ధర్మవరం,మే 3,ప్రభాతవార్త

పేదలకు కంటిచూపు ప్రసాదించడమే యువర్స్ఫౌం డేషన్ లక్ష్యమని ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శీలానాగేంద్ర, జయరాంలు పేర్కొన్నారు. బెంగళూర్ నేత్రజ్యోతి ఆస్పత్రి, యువర్స్ఫౌండేషన్ సంయుక్తంగా స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి అనూహ్యస్పందన లభించింది. ఈ శిబిరంలో 100 మంది కంటిచూపు మందగించినవారు పాల్గొనగా వారికి కంటివైద్యులు రక్షణశెట్టి పరీక్షించి 39 మంది కంటి శస్త్రచికిత్సలకు ఎంపిక చేసినట్టు ఫౌండేషన్ అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమ లో యువర్స్ ఫౌండేషన్ ప్రతినిదులు డాక్టర్ సుబ్బారావు, పోలాప్రభాకర్, వైకే శ్రీనివాసులు, చాంద్ బాషా. సికిందర్, నాగార్జున, పీఆర్ ఓ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తచెరువు నూతన సీఐ రాజశేఖర్ బాధ్యతలు

- మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిపి శ్రీనివాసులు



నూతన సీఐ రాజశేఖర్ ని కలిసిన వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు

కొత్తచెరువు మే 03 ప్రభాతవార్త:

శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కొత్తచెరువు అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా నియమితులైన సీఐ రాజశేఖర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సీఐ మారుతి శంకర్ కర్నూలు జిల్లాకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో రాజశేఖర్ నియమితులయ్యారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు మెరుగైన సేవలందించడం తన ప్రాధాన్యమని సీఐ రాజశేఖర్ పేర్కొన్నట్లు సమాచారం. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిపి శ్రీనివాసులు సీఐ రాజశేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పోలీస్‌ప్రజల మధ్య సమన్వయం బలోపేతం కావాలని, ప్రాంతీయ సమస్యల పరిష్కారంలో అధికారులు సహకరించాలని ఈ సందర్భంగా సూచించినట్లు తెలిసింది.ఈ కార్యక్రమంలో మహేష్, సురేష్, సుహేల్, పెద్దన్న, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ..

చెన్నేకొత్తపల్లి, మే 3 ప్రభాతవార్త

చెన్నేకొత్తపల్లి పంచాయతీ పరిధిలోని రైతులకు రాజముద్రతో కూడిన రైతు పాసుపుస్తకాలు ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా పంపిణీ జరుగుతుంది అని మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలకు చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో రాప్తాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆధ్వర్యంలో జరుగుతోందని, కావున చెన్నేకొత్తపల్లి పంచాయతీ పరిధిలోని రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడంతో పాటు, మండల ఐకెపి వారి ఆధ్వర్యంలో ఎంపిక చేసిన మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ, అలాగే ఐకెపి యానిమేటర్లకు సెల్ ఫోన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

## సీతారామ స్వామి విగ్రహం ప్రతిష్టాపన మహోత్సవం

- ధ్వజస్తంభ, కలశ ప్రతిష్టాపన



ప్రతిష్టించిన సీతారామ స్వామి విగ్రహం



అన్నప్రసాద వితరణగావిస్తున్న ఆలయ సిబ్బంది

చెన్నేకొత్తపల్లి, మే 3 ప్రభాతవార్త

చెన్నేకొత్తపల్లి మండలపరిధిలోని ఓబులం పల్లి గ్రామంలోనూతనంగా నిర్మించిన రామాలయంలో మూడు రోజులపాటు సీతా రామస్వామి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వేద పండితులు రాము స్వామి, బృందం చే మంత్రోక్షారణల మధ్య, పూజలు హోమాలు తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మూడో రోజు అయిన ఆదివారం ఉదయం 7 గంటల నుండి గర్త పూజ, యంతస్థాపన, స్వామివారి కళాకర్షన హోమం, సీతారామ స్వాముల విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట, కలశ ప్రతిష్ట, కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి పూర్ణాహుతి, గోపూజ, బింబదర్శనం, కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం 11 గంటలకు సీతారామచంద్ర స్వాముల వారి కళ్యాణోత్సవం, మహా మంగళ హారతి, నిర్వహించారు. తదుపరి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమాలు తిలకించేందుకు మండలంలోని పలు గ్రామాలు నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. భక్తులుకు అన్న దాన కార్యక్రమం చేపట్టారు.

## సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి.

మండల గ్రంధాలయ అధికారి కేజీ. నాగమణి.

కనగానపల్లి మే 3 ప్రభాతవార్త



పిల్లలకు చెస్ నేర్పిస్తున్న గ్రంథాలయ అధికారి కే.జీ. నాగమణి

మండల కేంద్రంలోని గ్రంథాలయం నందు ఆదివారం మండల గ్రంథాలయ అధికారి కే.జీ. నాగమణి ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమ్మర్ క్యాంపును బాల బాలికలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈరోజు కార్యక్రమం లో భాగంగా బాల,బాలికలకు పుస్తక పఠనం, కథలు చెప్పించడం, క్యారమ్ ఆటలు నేర్పించడం, చదరంగం ఆట ఆడించడం, మ్యూజికల్ చైర్స్ ఆట ఆడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ యోగ సుబ్బారాయుడు, దీప్తి, బాల,బాలికలు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కే.టీ. శ్రీధర్



గృహప్రవేశానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు కేటీ శ్రీధర్

కనగానపల్లి మే 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని తల్లిమడుగుల గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ బిల్లే ముత్యాలు నూతనంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమానికి హిందూపురం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేటీ.శ్రీధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు బిల్లే ముత్యాలు కుటుంబ సభ్యులు స్వాగతం పలికారు. కేటీ. శ్రీధర్ నూతన గృహప్రవేశ కార్యక్రమ పూజల్లో పాల్గొన్నారు. అనంతరం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరిగి మండల కన్వీనర్ ఈశ్వరయ్య,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలి

పుట్టపర్తి టౌన్, మే 03, ప్రభాతవార్త



తాగునీటి ప్లాంటును ప్రారంభిస్తున్న సత్యసాయి భక్తులు

పుట్టపర్తి సత్యసాయి భక్తులలో సేవా భావం ప్రతి ఒక్కరిలో కలిగి ఉండాలని శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఏపీ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణరావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన కోట్లపల్లి గ్రామం లో భజన మందిరం, సత్య సాయి తాగునీటి పథకం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా శ్రీ సత్య సాయి బాబా భక్తులు సేవా భావంతో మెలుగుతున్నారని, సేవలోనే సత్యసాయిని చూడాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో శ్రీ సత్య సాయి మంచి నీటి పథకాన్ని ప్రారంభించారు. గ్రామస్తులకు శుద్ధిచేసిన నీటిని అందజేయడానికి శ్రీ సత్యసాయి భక్తుల ఆర్థిక సహకారంతో గ్రామంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతేకాక సత్య సాయి భక్తుల ఆధ్వర్యంలో గ్రామంలో భజన మందిరాన్ని, ఏర్పాటు చేశారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి ప్రేరణతో వెస్టిండీస్ కి చెందిన సత్య సాయి భక్తుడు,ఆనంద్ మహారాజ్ సహకారంతో శుద్ధి చేసిన జలాలను అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు సత్య నారాయణ మూర్తి, సిస్టర్ గ్లోరియా, సీతా రామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ చేనేత కార్మికసంఘం జిల్లా సదస్సును జయప్రదం చేయండి...!

ధర్మవరం, మే 3, ప్రభాతవార్త



చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 6న స్థానిక తహశీల్దార్ కార్యాలయంలోని ఎన్జీఓ హోమ్ లో జిల్లా సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సును జయప్రదంచేయాలని ఏపీ రైతుసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన జీపుజాత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.. రాష్ట్రంలో చేనేత కార్మికులకు ఎన్నికల సందర్భంగా ప్రతిఏడాది రూ.25వేలు అందిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. రెండేళ్లు పూర్తి కావస్తునన కార్మికులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలే కపోతున్నారని విమర్శించారు. అదేవిధంగా చేనేత కార్మికులకు చేనేత బ్యాంకు ఏర్పాటుచేసి చేనేతలకు బడ్జెట్లో రూ.2వేల కోట్లు కేటాయించాలని డిమాండ్చేశారు. ప్రతి చేనేత కార్మికునికి మూడు సెంట్లలో వర్క్ కంహౌస్ నిర్మించి ఇవ్వాలన్నారు. ఈ సదస్సు విజయవంతం చేయడానికి విపజాత ఏర్పాటుచేయడం జరిగిందన్నారు ఈ కార్యకమానికి ముఖ్య అతిదిగా ఏపీచేనేత కార్మికసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బాలకృష్ణ హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జేవీరమణ, గుంపుహరి, ఖాదర్ బాషా,బాబా ఫకృద్దీన్ పాల్గొన్నారు.

03ATP03_03ATP03.qxd 04-05-2026 AM 12:41 Page 1



# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

## నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక - రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం -

## జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ మే 3 ప్రభాతవార్త

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100 అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. నేడు అనగా సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక , రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# తుంగభద్ర జలాశయాన్ని సందర్శించిన ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్

## కొత్త క్రస్ట్ గేట్ పనుల పురోగతిపై సమీక్ష



కొత్త క్రస్ట్ గేట్ పనుల పురోగతిపై సమీక్ష దృశ్యం

విజయనగర్,మే 03 ప్రభాతవార్త :

విజయనగర్ జిల్లాలోని హొస్పేట వద్ద ఉన్న తుంగభద్ర జలాశయాన్ని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ ఆదివారం సందర్శించి,కొత్త క్రస్ట్ గేట్ ఏర్పాటు పనులను పరిశీలించారు.జలాశయంలో జరుగుతున్న గేట్ నిర్మాణ పనుల పురోగతిని అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు.19వ క్రస్ట్ గేట్ వద్దకు చేరుకున్న డీకే శివకుమార్‌కు టీబీ డ్యామ్ మేనేజ్‌మెంట్ బోర్డు అధికారులు గేట్ ఏర్పాటు ప్రక్రియ,ట్రయల్ పనుల వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నమూనాలను పరిశీలించిన ఆయన పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డీకే శివకుమార్ మాట్లాడుతూ, తుంగభద్ర జలాశయం లక్షలాది మంది రైతుల జీవనాధారమని పేర్కొన్నారు. "గేట్ ఏర్పాటు ఏ దశలో ఉందో స్వయంగా పరిశీలించేందుకు వచ్చాను. ఇంకా కొంత పని మిగిలి ఉన్నప్పటికీ, మే 15 నాటికి గేట్‌ను ప్రారంభించే అవకాశం ఉందని భావిస్తున్నాం" అని తెలిపారు.

ప్రస్తుతం జలాశయంలో 10.5 టీఎంసీల నీరు నిల్వ ఉందని చెప్పారు.జలాశయ నిర్వహణ విషయంలో మేనేజ్‌మెంట్ బోర్డుకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని,ప్రభుత్వం ఎటువంటి జోక్యం చేసుకోవడం లేదన్నారు. "దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా పనులు జరుగుతున్నాయి.గత ఏడాది ఏప్రిల్ 10న గేటును తొలగించిన వెంటనే నేను వచ్చి పరిస్థితిని పరిశీలించాను"అని గుర్తుచేశారు.సీనియర్ నిపుణుడు కన్నయ్య నాయుడు సలహాలతో కొత్త గేట్ ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయని తెలిపా రు.చెన్నైలోని ఒక సంస్థకు కొత్త గేట్ తయారీ బాధ్యత అప్పగించామని,మే 7న గేట్ రానుందని, మే నెలాఖరులోపు పనులు పూర్తయ్యే అవకాశ ముందని వెల్లడించా రు.ప్ర తిపక్షాల విమర్శలపై స్పందిస్తూ,"వారు మాట్లాడనివ్వండి, విమర్శి ంచనివ్వండి. ప్రభుత్వం జలాశయం విషయంలో నైతి కంగా వ్యవహరిస్తోంది.ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న గేట్ కనీసం మరో 50 ఏళ్ల పాటు ఉపయోగప డుతుంది"అని అన్నారు.మే 15న మళ్లీ వచ్చి మూడు నాలుగు జిల్లాల రైతు లతో భారీ కార్యక్రమం నిర్వహిస్తానని తెలిపారు. తుంగ భద్ర జలాశయంలో పూడిక తొలగింపు అంశంపై మాట్లాడుతూ, సమాంతర జలాశయ నిర్మాణానికి సమయం ఎక్కువగా పట్టే అవకాశముండటంతో పూడిక తొలగింపు బాధ్యతను డ్యామ్ బోర్డుకు అప్పగిస్తున్నామని పేర్కొన్నారు. ప్రైవేట్ సంస్థలు భాగస్వామ్యం కావడంపై తమకు అభ్యంతరం లేదన్నారు.ఇక శృంగేరి అసెంబ్లీ నియోజకవర్గ ఓట్ల లెక్కింపులో అవకతవకలు జరిగాయని వచ్చిన ఆరోపణలపై కూడా ఆయన స్పందించారు.పోస్టల్ బ్యాలెట్లలో తారుమార్లు జరిగాయని ఆరోపణలు ఉన్నాయని,దీనిపై చట్టప్రకారం విచారణ జరిపిస్తామని తెలిపారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా జరిగే చర్యలను సహించబోమన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఈశ్వర్ ఖండ్రే, కె.హెచ్. మునియప్ప,శివరాజ్ తంగడ్గి, ఎన్.ఎస్.భోస్‌రాజ్,ఎంపీలు ఈ.తుకారాం,రాజశేఖర్ హిత్నాల్,ఎమ్మెల్యేలు హెచ్.ఆర్.గవియప్ప,డా.టి. శ్రీనివాస్,అన్నపూర్ణ తుకారాం,మాజీ మంత్రి అమరేగౌడ బయ్యాపుర,జిల్లా కలెక్టర్ కవితా మణికేరి,ఎస్పీ ఎస్.జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం ఆధ్వర్యంలో మంత్రికి ఘన సన్మానం



తుంగభద్ర జలాశయం పూడిక తొలగింపుపై డీకే శివకుమార్‌కు వినతిపత్రం సమర్పించిన రైతు సంఘం నాయకుడు పురుషోత్తం గౌడ్

బళ్లారి, మే 03 (ప్రభాతవార్త ):

తుంగభద్ర జలాశయం నుండి పేరుకుపోయిన పూడికను వెంటనే తొలగించే చర్యలు చేపట్టాలని కోరుతూ తుంగభద్ర రైతు సంఘం నాయకులు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్‌కు వినతిపత్రం సమర్పించారు.తుంగభద్ర జలాశయాన్ని పరిశీలించేందుకు వచ్చిన డీకే శివకుమార్‌ను హంపి విశ్వవిద్యాలయంలో తుంగభద్ర రైతు సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. జలాశయం గేట్ల ఏర్పాటును వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకున్నందుకు రైతు సంఘం నాయకులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తుంగభద్ర రైతు సంఘం అధ్యక్షుడు పురుషోత్తం గౌడ మాట్లాడుతూ,జలాశయంలో సుమారు 33 టీఎంసీల మేర పూడిక పేరుకు పోయిందన్నారు.దీనికి ప్రత్యామ్నాయంగా నావిల్లె జలాశయం నిర్మాణం ప్రతిపాదన ఉన్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల అనుమతులు అవసరమవుతాయని తెలిపారు.అదేవిధంగా నావిల్లె జలాశయం నిర్మాణం వల్ల మునిగే తొమ్మిది గ్రామాల పునరావాసం,భూముల ప్రత్యామ్నాయ ఏర్పాట్లు వంటి అంశాలకు చాలా సంవత్సరాలు పట్టే అవకాశముందని పేర్కొన్నారు.అయితే, ఇప్పటికే తుంగభద్ర జలాశయంలో పేరుకుపోయిన పూడికను తొలగించడానికి ఇతర రాష్ట్రాల అనుమతులు అవసరం లేదని,మైనింగ్ ఫండ్ ద్వారా నిధులు అందుబాటులో ఉన్నాయని ఆయన వెల్లడించారు.అలాగే ఇనుప కర్మాగారాలకు కూడా ఈ పూడికలోని పదార్థాలు ఉపయోగ పడతాయని వివరించారు.కాబట్టి తుంగభద్ర జలాశయంలో పేరుకుపోయిన 33 టీఎంసీల పూడికను తొలగించేందుకు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నిపుణులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసి వెంటనే పూడికతీత పనులు ప్రారంభించాలని డీకే శివకుమార్‌ను కోరినట్లు పురుషోత్తం గౌడ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయలో వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం



: శిక్షణకు హాజరైన విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, మే 3 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కేంద్ర గ్రంథాలయం వేసవి శిక్షణ తరగతులు అధ్యక్ష ులు వడ్డే వెంకట్, కార్యదర్శి పి.కమ్మన్న ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీలుగా ఆచార్య జి.వి.రమణ, డాక్టర్ అంకే రామలింగయ్య, తెలుగు లిటరేచర్, రిటైర్డ్ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు శ్రీరాము లు, యోగా మాస్టర్ వెంకటేశప్ప, డ్రాయింగ్ మాస్టర్ వినోద్ కుమార్‌లు పాల్గొని విద్యార్థులకు వివిధ సృజనాత్మక అంశాలపై శిక్షణ అందించారు. విద్యార్థులకు తెలుగు పద్యాలు, గద్యాలు, గజల్స్, అందమైన చేతి వ్రాత మెళు కువలు, కథలు, మోటివేషన్, విద్యార్థులకు సృజనాత్మకత మొదలైనవి నేర్పించారు.

ఈ కార్యక్ర మానికి 48 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరై ఆసక్తిగా పాల్గొన్నారు. క్యాంప్ మొత్తం ఆహ్లాదకరమైన పండగ వాతావర ణంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లైబ్రేరియన్ డి. గోవిందు, గ్రంథాలయ సిబ్బంది. ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థినికి ఉచిత విద్య పదవ తరగతిలో ప్రతిభ

ముదిగుబ్బ మే 3 ప్రభాతవార్త..

సమాజంలో ఇంకా మానవత్వం జీవించి ఉందని నిరూపించే సంఘటన ముదిగుబ్బ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. నిరుపేద కుటుంబంలో జన్మించిన ఓ విద్యార్థిని పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచి 600 మార్కులకు గాను 580 మార్కులు సాధించి అందరి ప్రశంసలు అందు కుంది. ఆమె విజయంలో విశ్వ భారతి పాఠశాల యాజమాన్యం అందించిన సహాయం కీలక పాత్ర పోషించింది. మండల కేంద్రంలోని ముదిగుబ్బ గేటు కొట్టాల ప్రాంతానికి చెందిన ఈ విద్యార్థిని చిన్ననాటి నుంచే ఆర్థిక ఇబ్బం దు లను ఎదుర్కొంటూ చదువులు కొనసాగించింది. తండ్రి లేకపోవడంతో కుటుంబ బాధ్యతలన్నీ తల్లిపైనే పడ్డాయి. రోజువారి కూలీ పనులు చేస్తూ మూడు పూటలా భోజనం కూడా కష్టంగా ఉన్న పరిస్థితులలో పిల్లలను చదివించాలనే సంకల్పంతో తల్లి ఎన్నో కష్టాలు భరించింది. ప్రస్తుత కాలంలో ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు లేకుండా విద్య అందించడం అరుదుగా మారిన తరుణంలో కుటుంబ పరిస్థితిని గమనించిన విశ్వ భారతి పాఠశాల కరస్పాం డెంట్ సింగారెడ్డి మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు. ఎనిమిదో తరగతి నుండి పదో తరగతి వరకు ఎలాంటి ఫీజులు తీసుకోకుండా విద్యార్థి నికి పూర్తిగా ఉచిత విద్యను అందించారు. ఉపాధ్యాయుల సహకారం పాఠశా ల ప్రోత్సా హం వల్ల విద్యార్థిని చదువుపై దృష్టి సాధించి మంచి ఫలితాన్ని సాధించగలిగింది. తనపై నమ్మకం ఉంచి చదివించిన పాఠశాల యాజ మాన్యం ఉపాధ్యాయుల పట్ల విద్యార్థిని కృతజ్ఞత వ్యక్తం చేసింది. తమ కుటుంబానికి ఆపన్న హస్తంగా నిలిచిన సింగారెడ్డి సేవలను ఆమె తల్లి భావోద్వేగంతో గుర్తు చేస్తుంది. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ సింగారెడ్డి మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులు చదువుతూనే జీవితంలో ఎదగగలరని తెలిపారు. ఈ విద్యార్థిని ఉన్నత చదువుల కొనసాగించేందుకు పాఠశాల తర పున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. సమా జంలోని దాతృత్య గుణం కలిగిన వ్యక్తులు కూడా ముందుకు వచ్చి ఆ విద్యార్థినికి విద్యాభ్యాసంలో తోడ్పాటు అందించాలని కోరారు. నేటి సమా జంలో విద్యా అవకాశాలు అందరికీ సమానంగా చేరాలంటే ఇలాంటి మానవ తా చర్యలు మరింత అవసరమని స్థానికులు అభిప్రాయపడు తున్నారు. ప్రతిభకు పేదరికం అడ్డంకి కాదని ఈ విద్యార్థిని మరోసారి నిరూపించింది

# ఆసుపత్రి సొత్తు... ఆ అధికారి సొంతం...!

## దాతలు ఇచ్చిన సొమ్మును ఇంటికి చేర్చిన ఘనుడు...!

## ఆరోగ్య మంత్రి ఇలాఖలో అవినీతి అధికారితంతు...! విజిలెన్స్ అధికారి తనిఖీలో లీకైన భాగోతం...!



ఇంట్లో బిగించిన బ్లూ స్టార్ కంపెనీ ఏసీ లు

ధర్మవరం, మే 3 ,ప్రభాతవార్త

"ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడు" అన్న సామెత ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో అక్షరాలా నిజమైంది. రోగులకు సేవలందించాల్సిన చోట, ఒక బాధ్యతాయుతమైన అధికారి తన చేతివాటాన్ని ప్రదర్శించారు. ఆసుపత్రికి చెందిన ఖరీదైన ఏసీలు, దాతలు ఇచ్చిన ఇన్వర్టర్లను దొడ్డిదారిలో తన ఇంటికి తరలించుకున్న వైనం విజిలెన్స్ అధికారులు తనిఖీ లో బట్ట బయలైంది . వివరాల్లోకి వెళితే... ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో సార్ ఒక పరిపాలన అధికారిగా పనిచేస్తున్నారు. కరోనా వచ్చిన సమయంలో ఆసుపత్రికి వచ్చే రోగుల సౌకర్యార్థం అప్పట్లో ఆరోగ్యశాఖ అధికారులు ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రూములన్నింటికీ కరోనా రోగుల సౌకర్యం కోసం ఆక్సి జన్, విద్యుత్ సౌకర్యంతో పాటు విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా ఉండాలన్న సదుద్దేశంతో అప్పటికప్పుడు దాతలను ఆశ్రయించి ఆ సమయంలో పనిచేసిన ధర్మవరం రెవిన్యూ డివిజన్ అధికారి సుదర్శన్ గుప్త దాతలు ఇచ్చిన డబ్బుతో పాటు తన సొంత ఖర్చులతో కూడా మూడు ఇన్వర్టర్ లను ఆసుపత్రికి అందించారు.

ధర్మవరం ఆస్పత్రిలో పనిచేస్తున్న సిబ్బందికి అలాగే రోగులకు, చిన్నపిల్లల వార్డుకు, బాలింతల వార్డుకు అవసరమైన ఖరీదైన ఏసీలను కూడా ప్రభుత్వం మంజూరు చేసి ఏర్పాటు చేయడం జరిగింది. ఇక్కడ వరకు బాగానే ఉన్నా కాలక్రమేనా విద్యుత్ సామాగ్రి, ఇన్వర్టర్లు ఏసీలు మరమ్మత్తులు రావడం సర్వసాధారణం. మన ప్రభుత్వాసుపత్రిలో ఉన్న ఏసీలు ఇన్వర్టర్లు రిపేర్లు రాకున్నా కూడా సార్ రిపేరుతో వాటిని మెకానిక్ షాప్ కు తరలించారు .అయితే ప్రస్తుతం పని చేస్తున్న ఆసుపత్రి అభివృద్ధి కమిటీ,స్థానిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కృషితో ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే పనిచేయని పరికరాలను, పనిచేయని విద్యుత్ పరికరాలు, ఏసీలు, ఇన్వర్టర్లు, జనరేటర్లు వాటిని అధికారుల అనుమతితో రిపేరీ చేయించి పనిచేయని వాటి స్థానంలో కొత్తవి అమర్చి బిల్లు చేయించుకోవలసి ఉంటుంది. ఈ క్రమంలోనే కొంతమంది కాంట్రాక్టర్లకు ఈ వ్యవహారాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ అప్పగించారు. రిపేరి ఉన్న ఏసీలు ఇన్వెర్టర్లు రిపేరీ చేయించాల్సి ఉంటుంది. కానీ మొన్నటి వరకు కూడా బాగా పనిచేస్తున్న మూడు బ్లూ స్టార్ కంపెనీ ఏసీలని, కరోనా సమయంలో పనిచేసిన ఆర్డిఓ సుదర్శన్ గుప్తా తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన మూడు ఇన్వర్టర్ లనుకూడా పరిపాలన మన సార్ ఆసుపత్రి కాంపౌండ్ వద్ద తూర్పు భాగాన ఉన్న ఓ మెకానిక్ సహాయంతో రిపేరీల పేరుతో ఆసుపత్రి నుండి బయటకు చేర్చి ఆ మెకానిక్ వద్ద నిండి సార్ ఇంటికి తరలించినట్టు విశ్వసనీయ సమాచారం తెలుస్తోంది. గతంలో పనిచేసిన వైద్య బృందం కూడా మన సార్ ఆగడాలు తెలుసుకొని గుసగుసలాడే వారే గాని పెదవి తెరిచి అడిగేవారు లేకపోయారు. ఆసుపత్రిలో సౌకర్యాలు చాలా తక్కువగా ఉన్నాయని వైద్యులకు సేవలందించడం చాలా కష్టంగా ఉందని మనసారే వచ్చే దాతలకు కమిటీ సభ్యులకు పదేపదే గుర్తు చేయడం విశేషం. మరి ఈయన గారు మాత్రం ప్రభుత్వ ఆస్తిని దొడ్డిదారిలో తన ఇంటికి చేర్చుకోవడం ఏ సేవా క్రిందికి వస్తుందో ఆయనకే తెలియాలి. పెద్దలు సామెత చెప్పినట్టు అందరికీ అందుబాటులో ఉండి పరిపాలన సాధించాల్సి న పరిపాలనా అధికారే అడిగే వారు లేరని అందిన కాడికి ప్రభుత్వ సొమ్మును ఆస్తిని తన ఇంటికి చేర్చుకోవడం భావ్యమేనా ఉన్నతాధికార్లకే తెలియాలి. విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో ఈ లీలలు బయటపడిన నేపథ్యంలో, తక్షణమే సదరు పరిపాలనా అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆస్తులను రికవరీ చేయాలని స్థానిక ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు కోరుతున్నాయి. బాధ్యత గల స్థానంలో ఉండి దొంగతనానికి పాల్పడ్డ ఈ అధికారిపై మంత్రి గారు ఎలాంటి తీర్పు చెబుతారో వేచి చూడాలి.

# మతిస్థిమితం లేని వ్యక్తిని కాపాడి సోదరునికి అప్పగింత



మతిస్థిమితం లేని వ్యక్తిని అప్పగించిన దృశ్యం

తాడిపత్రిటౌన్, మే 3 ప్రభాతవార్త

మతిస్థిమితం లేని వ్యక్తి ఆదివారం సాయంత్రం 6 గంటల సమయంలో పుట్లూరు రైల్వే గేట్ వద్ద గూడ్స్ కింద పడేందుకు ప్రయత్నించగా అక్కడ ఉన్న ప్రజలు గుర్తించి అతన్ని కాపాడి పోలీసులకు తెలియచేశారు. వెంటనే తాడిపత్రి రూరల్ పోలీస్ కానిస్టేబుళ్లు సత్యంరెడ్డి, నరసింహారావు, హోంగార్డు ఓబులేసు అక్కడికి వెళ్లి మతిస్థిమితం లేని వ్యక్తిని అదుపులోకి తీసుకుని కొంతమంది ద్వారా అతని సమాచారం తెలుసుకొనగా అతని పేరు అంజి అని తెలిసింది. అనంతరం అతన్ని తీసుకుని చుక్కలూరు క్రాస్‌లో ఉన్న అతని అన్న అనిల్‌కుమార్‌కు అప్పగించడం జరిగింది.

# రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



: ఎమ్మెల్యే పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి, మే 3 ప్రభాతవార్త

చెన్నేకొత్తపల్లి పంచాయతీ పరిధిలోని రైతులకు రాజముద్రతో కూడిన రైతు పాసుపుస్తకాలు ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా పంపిణీ జరుగుతుంది అని మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలకు చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో రాప్తాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆధ్వర్యంలో జరుగుతోందని, కావున చెన్నేకొత్తపల్లి పంచాయతీ పరిధిలోని రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడంతో పాటు, మండల ఐకెపి వారి ఆధ్వర్యంలో ఎంపిక చేసిన మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ, అలాగే ఐకెపి యానిమేటర్లకు సెల్ ఫోన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

# కన్వీనర్ కుంబాన్ని పరామర్శించిన బిజేపి నేత విష్ణువర్ధన్‌రెడ్డి



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న విష్ణు

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ మం డల కన్వీనర్ వీరాంజనేయులు కుటుంబాన్ని బిజేపి జాతీయ కౌన్సిల్ సభ్యుడు సోమగట్ట విష్ణు వర్ధన్‌రెడ్డి పరామర్శిం చారు. వీరా ంజనేయులు తండ్రి వెంకట రమ ణ ఆనారోగ్య కారణంగా ఇటీవల మృతి చెందాడు. విషయం తెలు సుకున్న విష్ణువర్ధన్ రెడ్డి ఆదివారం మృతుని స్వగ్రామం గాజుకుంటపల్లికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. కన్వీనర్ వీరాంజనేయులుకు పితృ వియోగం చెందడం చాలా బాధకరం అన్నారు. వెంకటరమణ మరణ శోకాన్ని మరచిపోయేందుకు ఆ కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరారు. గత 25 సంవత్స రాలుగా ఆ కుటుంబ సభ్యులతో తనకు ఆత్మీయ బంధం ఉందని ఆయన మరణం ఆ కుంటాబానికే కాక, తనకు తీరని లోటని మనోవేదనకు గురయ్యారు. ఆయన వెంట యువమోర్చా ప్రతాప్, స్థానికులు ఉన్నారు.

# నంబులపూలకుంటలో ప్రశాంతంగా ముగిసిన బుద్ధ పౌర్ణమి వేడుకలు

నంబులపూలకుంట, మే 3 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని యల్లమ్మ దేవత బుద్ధ పౌర్ణమి వేడు కలు ఘనంగా నిర్వహిం చారు. అందులో భాగంగా ఆదివారం ఎల్లమ్మ దేవత, నల్ల గంగమ్మ అమ్మవారికి మహిళలు పెద్ద ఎత్తున జోతులు, బాణాలు పట్టి పూజలు బుద్ధ పౌర్ణమి సందర్భంగా నంబులపూలకుంటలో ఎల్లమ్మ దేవత ఆలయం వద్ద, నల్ల గంగమ్మ దేవత ఆలయం వద్ద ఆకట్టుకున్న సాంస్కృతి కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. భక్తాదులు ఈ ఉత్స వాల్లో పాల్గొని అమ్మవారికి వారి మొక్కులను తీర్చుకున్నారు. ఈ ఉత్స వాలను తిలకించడానికి మండలం నుంచేకాక జిల్లా వ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుని కృపకు పాత్రులయ్యారు.

**CHANGE OF NAME**

I, BELDAR SAJIDA BEGUM (OLD NAME) W/O BELDAR MAHABOOB BASHA, H.NO- 1-682-1, KOTHAPETA, PENUKONDA- 515110, SRI SATYA SAI -DT,A.P CHANGING MY NAME FROM BELDAR SAJIDA BEGUM (OLD NAME) TO **BELDAR SAJIDA** (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS **BELDAR SAJIDA** (NEW NAME) FOR ALL PURPOSES

**CHANGE OF NAME**

I, KATTA HARISH SAILAJA (OLD NAME) W/O KATTA SRINIVASAGUPTA HARISH, H.NO- 5-6-29/3, R S ROAD, HINDUPUR-515201 SRI SATYA SAI -DT, A.P CHANGING MY NAME FROM **KATTA HARISH SAILAJA** (OLD NAME) TO **KATTA HARISH SHAILAJA** (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS **KATTA HARISH SHAILAJA** (NEW NAME) FOR ALL PURPOSES

**ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా మా కక్షిదారుడయిన శ్రీనివాస్ శౌరి తండ్రి: హరి శౌరి, డో.నం. 1-125-6, 2వ రోడ్డు అనంతపురం గారికి హక్కు అనుభవం గల ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెం: 5417/2001 తేది: 15-06-2001 శ్రీనివాస్ శౌరి తండ్రి: హరి శౌరి, అనంతపురం గారి పేరుతో వున్న ఒరిజినల్ పత్రము అనంతపురం లోని తన నివాసం నుండి ఆటోలో లగేజ్ ను బాడుగ ఇంటికి మారు చుండగా పోగొట్టుకొని పోయినవి. ఈ విషయం గురించి అనంతపురము 3 వ పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేసి వారి నుంచి ఒక సర్టిఫికెట్ పొంది ఉన్నారు.కావున ఎవరికైన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని గురించి సదరి పత్రములు గురించి గానీ ఆక్షేపణలున్నచో ఈ ప్రకటన వెలువడిన 15 రోజుల లోపల మాకు తెలుప గోరుచున్నాము

**షెడ్యూలు**

అనంతపురం రి.డి. అనంతపురం సబ్.డి.కు చేరిన అనంతపురం టౌన్, అనంతపురం మునిసిపల్ కార్పొరేషన్ ఏరియాలోని ఆస్తి వివరం. వార్డు: పాత-1, కొత్త-1, సరికొత్త -1, టి. ఎస్. నెం:2144, ఎల్.పి.నెం.114/47 పైకి ఎ.సి.0.15, హెచ్.ఎస్: 0.060 పైకి ఎ.సి.: 0.10, హెచ్.ఎస్:0.040, ఇందుకు **చెక్కుబంది : తూర్పు:** ఎ.కిరణ్ కుమార్ గారి హాలు కాంపౌండ్ గోడ, **పడమర :** మేరి అలివేలమ్మ గారి ఇల్లు, **ఉత్తరం:** 33 అడుగుల రోడ్డు,**దక్షిణం :** ఇదే ప్లాటు పైకి మిగతా నాయొక్క సొంత ప్లాటు, ఈ మధ్యగల **తూర్పు- పడమర దక్షిణ దిశన :** 37 అడుగులు లేక 11.28 మీటర్లు , **తూర్పు- పడమర ఉత్తరదిశన :** 48 అడుగులు లేక 14.64 మీటర్లు **ఉత్తర-దక్షిణం తూర్పు దిశన :** 103 అడుగులు లేక 31.41 మీటర్లు, **ఉత్తర-దక్షిణం పడమర దిశన :** 102 అడుగులు లేక 31.11 మీటర్లు.

N.R.K.Mohan, Advocate, Ananthapuramu, Cell:9440787100

# సిమెంట్ రోడ్లును ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీత


సీసీ రోడ్లును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఆత్మకూరు మే 3 ప్రభాతవార్త
మండల పరిధిలోని బి.యాలేరు,రంగంపేట గ్రామాలలో నూతనంగా ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన సిమెంట్ రోడ్లును ఆదివారం రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత స్థానిక అధికారులు,తెదేపా నాయకులతో కలిసి ప్రారంభించారు.ఆయా గ్రామాలల్లో తెదేపా నాయకులు, కార్య కర్తలు ఎమ్మెల్యే పరిటాల సునీతకు ఘన స్వాగతం పలికారు .మెదటగా బి.యాలేరు, గ్రామంలో శ్రీ నాగ నందీశ్వర స్వామి దేవాలయం వద్ద 35 లక్షలతో నిర్మించిన సీసీరోడ్లును, రంగంపేట గ్రామం నుంచి అనంతపురం, తగరకుంట ప్రధాన రహదారి వరకు 70 లక్షలతో ఉపాధి హామీ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లును ఎమ్మెల్యే ప్రారంభించారు.బి.యాలేరులో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డుకు ఇరువై పులా పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ద్వారా 10 సోలార్ విద్యు త్ లైట్లును అమర్చడం జరిగింది.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పాలనలో గ్రామంలో సిమెంట్ రోడ్లు ,డ్రైనేజీలు,చెరువు మరమ్మత్తులు,కమ్యూనిటీ హాలు నిర్మాణం, దేవాలయాల అభివృద్ధి, బి.యా లేరు చెరువు కట్ట నుంచి గ్రామం దాకా 25 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం, రంగంపేట చెరువు మరమ్మత్తు పనులు కోసం కోటి రూపాయలు నిధులు ఖర్చు చేయడం జరిగిందన్నారు. సనప మాదవ రాజు ల స్వామి దేవాలయం వద్ద 40 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్ట డం జరిగిందని తెలియజేశారు. గ్రామాభివృద్ధి కోసం కృషి చేసిన ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మి నరసింహ, తహశీల్దార్ లక్ష్మి నాయక్, మండల తెదేపా ఇంఛార్జ్ ధర్మ వరపు బాలాజీ, మండల కన్వీనర్ శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, నియోజకవర్గ వాల్మీకి సాధికారక కమిటీ అధ్యక్షుడు కందుల ఓబులపతి, మండల ప్రధాన కార్యదర్శి నరసింహ చౌదరి,తెదేపా నాయకులు అక్కుల ప్ప,దాసు, అదెప్ప,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ


విద్యార్థులకు బహుమతులను అంద జేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ


ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల,మే 3 ప్రభాతవార్త
.ఇటీవల విడుదలైన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆదివారం జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి మాట్లాడుతూ.. పరీక్ష ఫలితాల్లో అత్యధిక మా ర్కులు పొందేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను, తల్లిద ండ్రులను అభినందించారు.
అనంతరం ఆమె మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ విద్యా బోధనలో పెనుమార్పులు తీసుకురా వడంతో ప్రభుత్వ పాఠశాలలో సత్ఫలితాలు వచ్చాయన్నారు. 100 రోజులయాక్షన్ ప్లాన్, సమయానికి సిలబ స్ పూర్తి చేయడం వల్లవిద్యార్థులకు రివిజన్‌కు తగిన సమయం లభించి ందని, ఉపా ధ్యాయులు విద్యార్థుళ ఇళ్లను సందర్శి ంచడం వారి చదువుల పరిస్థితిని సందర్శించి, అవసరమైన మార్గదర్శకత్వం ఇచ్చారన్నారు. ప్రతి సబ్జెక్‌కు ప్రత్యేక ఉపాధ్యాయులు అందుబాటులో ఉండ టం, ముఖ్యంగా మెగా డీఎస్సీ ద్వారా కొత్త టీచర్ల నియామకం అవడం వల్ల బోధన మరింత మెరుగుపడి మంచి ఫలితాలు రావడానికి కూటమి ప్రభుత్వం మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన మార్పు ఎంతో ఉపయో గపడిందన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థు లకు సన్మాని స్తూవారికి బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని మండల విద్యాధి కారులు, విద్యార్థులు ,విద్యా ర్థులతల్లి దండ్రులుపాల్గొన్నారు.

# మదర్ డైరీ ని ప్రారంభించిన మంత్రి సవితమ్మ

సోమందేపల్లి మే 3 ప్రభాతవార్త
మండలానికి చెందిన విలేకర్ చరణ్ కుమార్ డైరీ పార్లర్ ని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ప్రారంభించారు. విలేఖరిగా పనిచేస్తూ నూతన రంగంలోకి ప్రవేశిస్తున్న చరణ్ కుమార్ మదర్ డైరీ ఏజెన్సీ తీసుకొని డైరీ కి సంబంధించిన పాల పదార్థాలను విక్రయిస్తున్నారు.మంత్రి సవిత చేతుల మీదుగా డైరీని ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. వారి కుటుంబ సభ్యులు కూటమి నాయకులు పాల్గొన్నారు.


మంత్రి సవితమ్మ చేతుల మీదుగా మదర్ డైరీ ప్రారంభం

# అనుబంధాలను ఒడిసిపట్టి..ఆనందాల తలుపు తట్టి..!

## : 1987-88 ఏడాది పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

యాడికి(తాడిపత్రి), మే 3 ప్రభాతవార్త :
మనలో చాలా మంది ఎప్పుడూ తెరచి ఉంచే ఆనందపు తలుపులను గురించి పట్టించుకోరు. తమ దైనందిన కార్యకలాపాలు, వృత్తి ఉద్యోగాల ఒత్తిళ్లలో మునిగి వ్యక్తిగత, కుటుంబ సంతోషానికి దూరమవుతుంటారు. పనులు ఎప్పుడూ ఉండేవే..వాటిలోని ఒత్తిడి సహజమే. వీటిని గ్రహించి మనసులోకి సంతో షాన్ని, ముఖంలోకి నవ్వును ఆహ్వానించాలి. దీనికి కాసింత ప్రణాళిక..ఇంకాస్త ఆచరణ ఉంటే చాలు. ఈ విషయాన్ని ఒంట పట్టించుకుంటున్న కొందరు పూర్వ విద్యార్థులు అనుబంధాలు ఒడిసిపట్టి. .ఆనందాల తలుపు తడుతుంటారు. అలాంటి ఆత్మీయ కలయికకు యాడికి ఉన్నత పాఠశాల ఆదివారం వేదిక అయ్యింది. 1987-88 ఏడాదికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు తమ అపురూప కలయికకు కార్యరూపం కల్పించారు. 38 ఏళ్ల జ్ఞాపకాలను నెమరు వేసుకొని..మరోసారి ఆ పాత మధురాన్ని మదిలో పదిలపరచుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతమైన, ఉత్తమమైన జీవితాన్నిచ్చిన గురువులు విజయ భాస్కం రెడ్డి, వెంకట్రామయ్య, అశ్వర్థరెడ్డి, లక్ష్మినారాయణ, కుళ్లాయిరెడ్డి, జనార్ధన రావు, బేగం, మహబూబ్‌బాషా తదితరులను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్క రించారు. తమ గురువులు తమను చక్కటి మార్గంలో నడిపించడానికి అనుస రించిన కఠినమైన విధానాలను, ప్రదర్శించిన అభిమానాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మూడున్నర దశాబ్దాల తర్వాత దాదాపు 100 మంది పూర్వ విద్యార్థులు ఒకేచోట చేరి తమ ఆత్మీయతను ప్రదర్శించడం అభినంద నీయ మని ఆనాటి గురువులు హర్షం వ్యక్తం చేశారు. ఆనాటి గురువులతో కలసి పూర్వ విద్యార్థులు బృంద చిత్రం తీసుకొని మురిసిపోయారు.


38 ఏళ్ల జ్ఞాపకం..మరోసారి మదిలో పదిలం..!

# ఆయన మంచితనమే మళ్ళీ డీఈఓగా అవకాశం

## - హర్షం వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు,ఉపాధ్యాయులు

అనంతపురం న్యూటౌన్, మే 3 ప్రభాతవార్త
జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు ఆదివారం సాయంత్రం విధులకు జాయిన్ కావడంతో ఉత్కంఠకు తెర పడింది. ఆయన గత ఏడాది నుండి జిల్లా విద్యాశాఖ అధికారిగా కొనసాగుతున్నారు. ఆయనకు గత 9న గుండెపోటు రావడంతో స్టంట్ వేయించుకొని డాక్టర్ సూచన మేరకు రెండు వారాలపాటు సెలవు పెట్టారు. అప్పుడు జిల్లా కలెక్టర్ తో అనుమతి తీసుకొని, ఇన్చార్జి డీఈఓగా అనంతపురం ఉప విద్యాశాఖ అధికారి శ్రీనివాస రావుకు బాధ్యతలు అప్పగించడానికి కలెక్టర్ కు ఫైలు పంపించడంతో అనుమతి ఇవ్వడం జరిగింది. డీఈవో సెలవులు తర్వాత ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయిం చుకోగా...అంతా బాగుందని, ఉద్యోగంలోకి జాయిన్ కావచ్చు అని డాక్టర్లు చెప్పారు. జాయినింగ్ కోసం వచ్చిన డీఈఓ కు రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కార్యా లయంలో పనిచేస్తున్న ఒక అధికారిని ఫోన్ చేసి మీరు జాయినింగ్ కోసం కమిషనర్ పర్మిషన్ తీసుకోవాలని చెప్పినట్లు తెలిసింది. ఆ విధంగానే డీఈఓ గత నెల 24న జాయినింగ్ పర్మిషన్ కోసం కమిషనర్ కు లెటర్ పెట్టడం జరిగింది. ఒకటి, రెండు రోజులు అయినా కూడా అనుమతి రాకపోవడంతో సొంత ఊరు కడపకు వెళ్ళిపోయారు. ఆయన కృషివలన జిల్లాలో పదో తరగతి ఫలితాలు పెరిగాయని వార్త దినపత్రికలో కథనం రాయడం జరిగింది. అదేవిధంగా ఆయన ఇటు అధికారులు, రాజకీయ నాయకులు, పాత్రికేయులకు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులలో డీఈఓ కు మంచి పేరు ఉంది. ఆయన స్థానంలో మరొకరిని నియమించుకోవడానికి కొందరు పావులు కదిపినప్పటికీ .ఆయన మంచితనం వలన అన్ని వర్గాలు ప్రసాద్ బాబునే డీఈవోగా ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలిసింది. సమగ్ర శిక్ష అధికారులు చేయాల్సి న పనులు కూడా డీఈ వో తన మీద వేసుకోవడం వలన , తిరిగి ఆ పనులు చేయించడానికి అక్కడి అధికారులు సహక రించకపోవడం వలన పలు సమావేశంలో జిల్లా కలెక్టర్ తో చివాట్లు పడినట్లు తెలిసింది. ఇం దుకు గల కారణాలను కూడా జిల్లా కలెక్టర్ గమనిం చినట్లు తెలిసింది. అంతేకాకుండా డీఈఓ గుండెపో టు వచ్చినప్పుడు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ఆరా తీసి, మెరుగైన వైద్యం అందించడానికి చర్యలు కూడా తీసుకున్నారు. అంతేకాకుండా డీఈఓ జాయిన్ కావడానికి శనివారము రాష్ట్ర విద్యాశాఖ నుండి అనుమతి రావడంతో వెంటనే జిల్లా కలెక్టర్ కు కూడా అనుమతి కోసం మెసేజ్, ఈ ఆఫీస్ లో ఫైలు పెట్టడం జరిగింది. మెసేజ్ చూసిన వెంటనే జిల్లా కలెక్టర్ అనుమతి ఇచ్చారు. దీంతో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. ప్రసాద్ బాబు సాయంత్రం జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగు లు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, పాత్రికేయులు శుభాకాంక్షలు తెలియజేశారు.


విధులకు జాయిన్ అయిన డీఈఓ

# అయాన్ తైక్వాండో అకాడమీ సమ్మర్ క్యాంప్ ప్రారంభం

తాడిపత్రిటౌన్, మే 3 ప్రభాతవార్త
తాడిపత్రి పట్టణంలో అయాన్ తైక్వాండో అకాడమీ సమ్మర్ క్యాంపును ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తాడిపత్రి మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ భూమా నాగరాగిణి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అకాడమీ విద్యార్థులు ప్రదర్శించిన తైక్వాండో టెక్నిక్స్, సెల్ఫ్ డిఫెన్స్ డెమోలు, బ్రేకింగ్ స్టంట్స్, నన్‌చక్, ట్రైనింగ్, స్టిక్ వెపన్ ట్రైనింగ్, కిక్ కాంబినేషన్స్, స్పీడ్, పవర్ డెమోలను తిలకించి అభినందించారు. అనంత రం భూమా నాగరాగిణి మాట్లాడుతూ నేటి సమాజంలో ముఖ్యంగా అమ్మాయిలకు ఆత్మరక్షణ విద్య అత్యంత అవసరమన్నారు.
ప్రతి అమ్మాయి తప్పనిసరిగా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని తెలిపారు. అయాన్ తక్కువ కాలంలోనే జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక పతకాలు, విజయాలు సాధించడంతో పాటు ప్రత్యేకమైన స్టంట్స్, రికార్డు ప్రదర్శనల ద్వారా ప్రత్యే క గుర్తింపు తెచ్చుకో వడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా అమ్మాయిల కోసం ప్రత్యేక సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్, నన్‌చక్ ట్రైనింగ్, స్టిక్ వెపన్ ట్రైనింగ్, ఫిట్‌నెస్, మెంటల్ స్ట్రెంగ్త్, కాన్ఫి డెన్స్ బిల్డింగ్ వంటి అంశాలపై అకాడమీ అందిస్తున్న శిక్షణ సమా జానికి ఎంతో ఉపయో గకర మని కొనియా డారు. ఇలాంటి శిక్షణ ద్వారా పిల్ల ల్లో క్రమశిక్షణ, ధైర్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతా యన్నారు. ఈ సమ్మర్ క్యాంప్ ద్వారా చిన్నారులు, విద్యా ర్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి, ఫిట్‌నెస్, సెల్ఫ్ డిఫెన్స్, ఫోకస్, డిసిప్లిన్, ఆయుధ విన్యాసాలు, పోటీ నైపుణ్యా లు, రికార్డు స్థాయి ప్రదర్శనలలో పాల్గొనే అవకాశం పొందుతారని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క తల్లిదండ్రులు వినియోగిం చుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్యాపిలి డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులరెడ్డి, నీలకంఠరెడ్డి, అకాడమీ వ్యవస్థాపకులు సాయి మాస్టర్, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.


భూమా నాగరాగిణిని సన్మానించిన దృశ్యం

# సేవలో ముందంజ

## - అభివృద్ధి దిశలో పయనిస్తున్న తాడిపత్రి మార్కెట్‌యార్డ్


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న భూమా నాగరాగిణి


స్వీపర్లను సన్మానిస్తున్న భూమా నాగరాగిణి

తాడిపత్రిఅర్బన్, మే 3 ప్రభాతవార్త
రైతుల సేవలో తాడిపత్రి మార్కెట్‌యార్డ్ ముందంజలో ఉంది. మార్కెట్‌యార్డ్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన భూమా నాగరాగిణి మార్కెట్‌యార్డ్‌ను అభివృద్ధి దిశగా పయనిం పచేస్తోంది. తాడిపత్రి మార్కెట్ యార్డ్ పరిధిలో తాడిపత్రి, పెద్దపప్పూరు, యాడికి, పెద్దవడుగూరు మండలాలు వస్తాయి. తాడిపత్రి మార్కెట్‌యార్డ్‌కు యాడికిలో ఉన్న మరొక మార్కెట్ యార్డ్ రైతులకు సేవలు అందిస్తోంది. మార్కెట్ యార్డ్‌కు రైతులు పండించిన పత్తి మొక్కజొన్న కందిపప్పు, శనగ, తదితర వాణిజ్య పంటలతో పాటు అరటి, చీని, రేగు, నిమ్మ తదితర పండ్లు తీసుకొని వచ్చి క్రయ విక్రయాలు నిర్వ హిస్తుంటారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి మార్కెట్‌యార్డ్ ఆదాయం 1.5 కోట్ల రూపాయలు రావాల్సి ఉండగా 1.20 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ ఏడాది పంటలు సరిగా పండకపోవడంతో ఆదాయం తగ్గిందని దాదాపు 95 శాతం వసూలు సాధించామని మార్కెట్‌యార్డ్ అధికారులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో మార్కెట్‌యార్డ్ లో షాపు రూములు నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని మార్కెట్‌యార్డ్ చైర్‌పర్సన్ పేర్కొన్నారు. వేసవిలో రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కూలింగ్ వాటర్ మిషన్‌ను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. మార్కెట్‌యార్డ్‌లో పనిచేస్తున్న స్వీపర్లను మే డే పురస్కరించుకొని ఘనంగా సన్మానించి వారికి చీరలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. టౌన్ బ్యాంకు సహకారంతో ఏడు మంది స్వీపర్లకు ఒక్కొక్కరికి 30 వేల రూపాయల చొప్పున రుణాలు మంజూరు చేసి వారి ఆర్థిక అవసరాలను తీర్చడం జరిగిందన్నారు. యాడికి మార్కెట్‌యార్డ్ ప్రహరీ గోడ కూలిపోవడంతో నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. మంత్రి టీజీ భరత్ సహకారంతో మార్కెట్‌యార్డ్‌లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించడం జరిగిందన్నారు. తనపై నమ్మకం ఉంచి తనను మార్కెట్‌యార్డ్ చైర్‌పర్సన్‌గా ఎంపిక చేసిన జె.సి ఫ్యామిలీ ఆశయాలకు అనుగుణంగా, తన మామ భూమా సూర్యనారాయణ సూచనలు సలహాలతో మార్కెట్‌యార్డ్‌ను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళతామని మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ భూమా నాగరాగిణి తెలియజేశారు.

# ఉపాధ్యాయుల ఆర్థిక సామాజిక అసమానతలను రూపుమాపిన దార్శనికుడు శాసనసభ మాజీ ఫ్లోర్ లీడర్ కామ్రేడ్ దాచురి రామిరెడ్డి

## - ఘన నివాళులు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప

అనంతపురం న్యూటౌన్, మే 3 ప్రభాతవార్త
జిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ ఆఫీసులో మాజీ ఎమ్మెల్సీ కామ్రేడ్ దాచురి రామిరెడ్డి పదవ వర్ధంతి సందర్భంగా జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి దేవేంద్రమ్మ, రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ రమణయ్య సంయుక్తంగా పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ..మాజీ ఎమ్మెల్సీ దాచురి రామిరెడ్డి ప్రకాశం జిల్లాలో ఒక చిన్న రైతు కుటుంబంలో జన్మించి సమాచారం సంక్షేమం కార్మిక కర్షకుల కష్టాలను కళ్లారా చూసి వారికోసం తన జీవితంలో కొన్ని కార్యక్రమాలకు ఖర్చు చేశారన్నారు. ఉపాధ్యాయులకు వేసవి సెలవులలో శిక్షణా తరగతులు ఏర్పాటు చేసే అందులో విద్యా ఉపాధ్యాయ రంగంలో వస్తున్న మార్పులు, సమస్యలు క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కార మార్గాలను తెలియజేశారు. ఎన్నో క్యాడర్లుగా ఉన్న ఉపాధ్యాయులను చేసి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆగస్టు 10, 1974 లో ఏర్పాటు చేశారు. ఇందులో నాయకత్వానికి సమయ పాలన ఆర్థిక క్రమశిక్షణ, రాజకీయ సామాజిక సాంఘిక రంగాల పట్ల వస్తున్న మార్పులను తెలియజేశారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ రమణయ్య, సీనియర్ నాయకులు నాగేంద్రలు మాట్లాడుతూ.. నీతి నిజా యితీగా నిబద్ధతతో పని చేసే ఎందరో నాయకులను కార్య కర్తలను తయారుచేసిన గొప్ప నాయకుడుగా నిలిచారు. వీరి ఆశయా లను ముందుకు తీసుకు పోవుటకు ప్రతి యుటిఎఫ్ నా యకులు కార్యకర్తలు పని చేయాలని అవే వారికి మనం అర్పించే నివా ళులు అన్నారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్య దర్శి దేవేం ద్రమ్మ, రాష్ట్ర ఆడిట్ కమిటీ మెం బర్ రమణయ్య, జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప, ఆడిట్ కమిటీ కన్వీనర్ గంగాధర్, రాష్ట్ర కౌన్సిలర్ గోవిందరాజులు, సీనియర్ నాయకులు నాగేంద్ర, మండల నాయకులు పవన్ కుమార్, మహమ్మద్ గౌస్ పాల్గొన్నారు.


నివాళులు అర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

# విలేకరిపై దాడిచేసిన కరెస్పాండెంట్‌ను అరెస్టు చేయాలి

## - విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికారప్రతినిధి ఓ.పెద్దన్న డిమాండ్

అనంతపురం న్యూటౌన్, మే 3 ప్రభాతవార్త
అనంతపురం జిల్లా కేంద్రంలో శ్రీగీతం కాలేజీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై వార్తలు రాసిన విలేకరి లక్ష్మినారాయణపై దాడికి పాల్పడిన శ్రీగీతం కాలేజ్ కరెస్పాండెంట్‌తో పాటు ఉన్న గూండా లను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను వెలికితీసే జర్నలిస్టులపై ఇలాంటి దాడులు జరగడం అత్యంత దురదృష్టకర మని ఆయన అన్నారు. శ్రీగీతం విద్యా సంస్థల అక్రమాలను బయటపెట్టినం దుకే విలేకరిని లక్ష్యంగా చేసుకుని యాజమాన్యాము విలేఖరి ఇంటికి వెళ్లి దాడి చేయడం చూస్తే ఈమె అవినీతి అక్రమాలు దందాలు ఏ మేరకు ఉన్నాయో ఈమె దౌర్జన్యాలు ఏమిటో దీన్ని బట్టి అర్థమవుతుందని, తక్షణమే శ్రీగీతం జూనియర్ కాలేజ్‌ని సీజ్‌చేసి మరింత లోతుగ వీరిపైన దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. విలేకరి లక్ష్మినారాయణపై విచక్షణ రహితంగా దాడికి పాల్పడటం దారుణ మని, ఇలాం టి చర్యలు ఎట్టి పరిస్థితుల్లో నూ సహించ బోమని ఆయన హెచ్చరించారు. బాధిత విలేకరికి తక్షణమే పోలీస్‌లు రక్షణ కల్పించి, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఉన్న తాధికారులు కాలేజీ లో జరుగు తున్న అవినీతిని గుర్తించి. కాలేజీను సీజ్ సేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులకు భద్రతను పరిరక్షించాలని ఓ.పెద్దన్న కోరారు.


మాట్లాడుతున్న విహెచ్ పిఎస్ రాష్ట్ర అధికారప్రతినిధి ఓ.పెద్దన్న

# మన ఐక్యతే.. మన బలం - జిల్లా అధ్యక్షులు సివి కృష్ణమూర్తి

కదిరి, మే 3 ప్రభాతవార్త
మనం ఐక్యతగా ఉంటే సంక్షేమం అన్ని విధాలా అభివృద్ధి చేసుకోవచ్చుని, అఖిల గాండ్లసంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు సివి.కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక ఎన్జీఓ హోంలో ఆత్మీయ కుల బంధువుల సమ్మేళనం నిర్వహించారు.
ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సివి. కృష్ణ మూర్తి మాట్లాడుతూ.. గాండ్ల సమాజ ఐక్యత పరస్పర స్నేహం, భవిష్యత్తు అభివృద్ధికి తోడ్పాటుకు గొప్ప వేదిక అవుతుందని అన్నారు. మనం అందరం ఐక్య మత్యంతో నడవాలని పిలుపునిచ్చారు. నూతన అధ్యక్షులుగా ఎంపికైన సివి.కృష్ణమూర్తికి గాండ్ల సంఘం ఆధ్వర్యంలో దుశ్శాలువా ,పూల మాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డా.మధన్ కుమార్, మల్లికార్జున, బాలాజీ, నాగరాజు, రామ సుబ్బమ్మ, భాస్కర్, శ్రీని వాసులు, ఆ సంఘం నాయకులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గాండ్లసంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు సివి.కృష్ణమూర్తి

# అవోపా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ లోఎస్టాబ్లిష్‌మెంట్ కమిటీ కన్వీనర్‌గా జయంతి శ్రీనివాసులు శెట్టి

అనంతపురం కల్చరల్ మే 3 ప్రభాతవార్త
అవోపా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ నందు అనంతపురం జిల్లాకు చెందిన వారిని ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో కమిటీ లోఎస్టాబ్లిష్‌మెంట్ కమిటీ కన్వీనర్‌గా జయంతి శ్రీనివాసులు శెట్టి ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతోపాటు జయంతి సత్యరాం వివాహ్ వేదిక కోకన్వీనర. వెంకట రమేష్ మోటివేషనల్ స్పీకర్ గా సరస్వతి రాష్ట్ర ప్రోగ్రామ్ కన్వీనర్ (మహిళా విభాగం) చంద్రకళ ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ బాబు, కృష్ణయ్య, జక్కా నాగభూషణం ,ఇయర్లదిన్నె సురేష్ పాల్గొన్నారు


జయంతి శ్రీనివాసులు శెట్టి సన్మానం చేస్తున్న దృశ్యం

# జర్నలిస్టుపై దాడి అమానుషం

శింగనమల, మే 3 ప్రభాతవార్త
ఒక దిన పత్రికలో జర్నలిస్టుగా పని చేస్తున్న వ్యక్తిపై జూనియర్ కళాశాల యాజమాన్యంకు చెందిన వ్యక్తి విలేకరి ఇంటికి వెళ్లి విచక్షణ రహితంగా దాడి చేసి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేసి వారి కాళ్లు కపట్టించడాన్ని తీవ్రంగా కండిస్తున్నట్లు శింగనమల జర్నలిస్టులు పేర్కొన్నారు. ఆదివారం జర్నలిస్టుపై దాడికి నిరసనగా మండల కేంద్రలోని ప్రెస్‌క్లబ్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం శింగనమల సర్కిల్ ఇన్స్పెక్టర్ కౌలుట్లయ్యకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒక జర్నలిస్టు రాసిన కథనం తప్పు అయితే అతనిపై యాజమాన్యానికిగాని, లేక లీగల్‌గా కోర్టు ద్వారా చర్యలు తీసుకోవచ్చుని స్వయంగా చట్టా నికి తన చేతు ల్లోకి తీసు కుని దాడి చేయడం ముమ్మాటికి నేరమన్నారు. జర్న లిస్టుపై దాడి చేసిన వారిపై చర్య లు తీసుకోవాలని వారు డిమాం డ్ చేశారు. ఈ కార్యక్రమంలో శింగ నమల మండల జర్నలి స్టులు ఆర్. మునెప్ప, నగే ష్, ఎం.బా లరంగారెడ్డి, బాలరాజు, నాగే శ్వర్‌రావు, చంద్రమోహన్, రాముయాదవ్, శంకర్, జయ కృష్ణ, ఓబులేషు, నాగరాజు, పెద్దన్న, ముత్యాలు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.


సిఐ కౌలుట్లయ్యకు వినతిపత్రం అందజేస్తున్నజర్నలిస్టులు

# భక్తులతో సందడిగా మారిన అశ్వత్థం

పెద్దపప్పూరు, మే 3 ప్రభాతవార్త
మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన అశ్వత్థ క్షేత్రం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఉదయం అశ్వత్థనారాయణస్వామికి అర్చకులు సుధీర్‌కుమార్‌శర్మ, అనిల్‌కుమార్‌శర్మలు పంచామృతాభిషేకాలు అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. అలాగే శ్రీచక్రభీమలింగేశ్వరునికి అర్చకులు బాలసుబ్రమణ్యాశర్మ పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి మహామంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అశ్వత్థంలో వివాహాలు, పుట్టువెంట్రుకల కారణంగా పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ సుబ్రమణ్యం, సిబ్బంది గురప్ప, అరుణ్ పాల్గొన్నారు.


:అశ్వత్థనారాయణస్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం